ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, డిసెంబరు 17, 2015,

ఇరవై అయిదవ సమావేశం, సంపుటం-1, నంబరు-1,

**THURSDAY, THE 17TH DAY OF DECEMBER, 2015,**

**TWENTY FIFTH SESSION, VOLUME - 1, NO.1**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | ః | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
**గురువారం, డిసెంబరు 17, 2015.**

# అధికార నివేదిక

---

విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం –వాయిదా తీర్మానాలు
(2) ప్రశ్నోత్తరాలు
(3) సభా సమక్షంలో ఉంచే పత్రాలు

----

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**FRIDAY, THE 17TH DAY OF DECEMBER, 2015.**

(THE HOUSE ASSEMBLED AT 10.00 a.m.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

(వందేమాతరం గీతాలాపనతో సభ ప్రారంభమయ్యింది.)

* * *

**(1) సభా కార్యక్రమం –వాయిదా తీర్మానాలు :**

Today, I have received Two Adjournment Motion Notices.

1) The First Adjournment Motion given notice of by Sri Ummareddy Venkateswarlu and Others with regard to the sexual harassment of women on the pretext of loans in Vijayawada has been dis-allowed.

2) The Second and the last Adjournment Motion given notice of by Dr. M. Geyanand with regard to detention of agitating Ryots for compensation of their land to be acquired for NTPC Solar Park in Nambulu Pulukunta Mandal of Anantapur District has also been disallowed.

డా.ఎం.గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపూర్, కర్నూలు)ః సార్...సార్...

MR.CHAIRMAN: You come under Rule-70.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానిక సంస్థలు, గుంటూరు)ః అధ్యక్షా, నేను ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏమిటంటే – విజయవాడను కేంద్రంగా చేసుకుని జరుగుతున్నటువంటి ఈ ' కాల్‌మనీ ' ఇష్యూలో, దాన్ని సెక్స్‌రాకెట్ దాకా తీసుకువెళ్లి హ్యూమన్‌రైట్స్‌కు భంగం కలిగించే విధంగా జరుగుతోంది. ఇది చాలా ఇంపార్టెంటు ఇష్యూ కాబట్టి, గతంలో ఎన్నడూ లేనటువంటి, ఘోరమైనటువంటి నేరం కాబట్టి దాన్ని గురించి చర్చించాల్సినటువంటి ఒక ప్రజా సమస్య ఇది. కాబట్టి, ఆ విషయమై చర్చించే అవకాశమివ్వాలని మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దాన్ని గురించి కొంత చర్చిస్తే బాగుంటుందని మీకు విన్నవిస్తున్నాము.

MR.CHAIRMAN: Mr. Ummareddy Venkateswarlu garu.. you please come under Rule-70. Then, I will consider it. గేయానంద్ గారూ..

డా.ఎం.గేయానంద్ః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఈరోజు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో పోలీసు అత్యవసర పరిస్థితి ఉంది.

మిస్టర్ ఛైర్మన్: గేయానంద్ గారూ.. మీరు డిస్కషన్ చేస్తున్నారు.

డా.ఎం.గేయానంద్: 7 వేల ఎకరాలను ప్రభుత్వం సోలారు పార్కు ఏర్పాటు కోసం తీసుకుంది. ఒక్క నిమిషం నన్ను విషయం చెప్పనివ్వండి. 7 వేల ఎకరాల పేదల భూమిని ప్రభుత్వం తీసుకుంది. వాళ్లు తగిన పరిహారం ఇవ్వమని అడుగుతుంటే, వారికి పరిహారం ఇవ్వకపోగా ఈరోజున సీపీఎం జాతీయ నాయకులు ప్రకాశ్ కారత్ గారు అనంతపురం వస్తే బహిరంగ సభ పెట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వలేదు. (మైకు లేదు)

MR.CHAIRMAN: You please come under Rule-70.

డా.ఎం.గేయానంద్: రైతులను కలుస్తామంటే వారికి అవకాశం ఇవ్వడం లేదు. అర్ధరాత్రుల్లో వచ్చి పోలీసులు అరెస్టులు చేస్తున్నారు. బైండోవర్ కేసులు పెడుతున్నారు. అక్కడుండే డీఎస్పీ ఎవరికీ తెలియకుండా తానే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కాబట్టి, దీనిపైన చర్చించాలి. (మైకు లేదు)

MR.CHAIRMAN: You are doing one sided war. Please, you come under Rule-70.

డా.ఎం.గేయానంద్: ఒక్క విషయం చెప్పండి సార్. ఇప్పుడు అక్కడ పోలీసులు 144 సెక్షన్ పెట్టారు. (మైకు లేదు)

MR.CHAIRMAN: You come under Rule-70. You are arguing with me.

డా.ఎం.గేయానంద్: అక్కడ బహిరంగ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. (మైకు లేదు)

MR.CHAIRMAN: Right Sir. Now, you are going into the text of the adjournment motion.

డా.ఎం.గేయానంద్: రైతులను కలుసుకోవడానికి ఒప్పుకోవడం లేదు. సోలార్ పవర్ ప్లాంటు కోసం 7 వేల ఎకరాల భూమిని తీసుకున్నారు. ఆ భూమికి నష్టపరిహారం ఇవ్వాలని రైతులు అడుగుతున్నారు. ఆ నష్ట పరిహారం ఎట్లా అడుగుతున్నారంటే – భూ సేకరణ చట్టంలో ఎంతైతే పేర్కొన్నారో, దాని మేరకే పరిహారం ఇవ్వాలని అడుగుతున్నారు. పరిహారం క్రింద లక్ష రూపాయలు ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. అక్కడ ఒక్కో ఎకరా ఇరవై లక్షల రూపాయలు ఉంటే, కేంద్ర ప్రభుత్వానికి ఆ రేటు (లక్ష రూపాయలు) ఎలా వచ్చింది? (మైకు లేదు)

MR.CHAIRMAN: I am not allowing you. Geyanand garu… It is too much. I have given time.

డా.ఎం.గేయానంద్: సార్, మీరే రక్షించాలి. ఎలా సార్? అనంతపురం జిల్లాలో అత్యవసర పరిస్థితి ఉంది సార్. (మైకు లేదు)

MR.CHAIRMAN: This is one sided. I don't allow you.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు)ః సార్.. ప్లీజ్ అలౌ హిమ్..

మిస్టర్ ఛైర్మన్ః శ్రీనివాసరెడ్డి గారూ.. దయచేసి కూర్చోండి.

డా.ఎం.గేయానంద్ః సార్, మీరు అడగండి. దయచేసి రెండు నిమిషాలు మినిస్టర్లని చెప్పమని చెప్పండి. 7 వేల ఎకరాల భూమి సార్.

MR.CHAIRMAN: You can't take the time of the House like this. You come under Rule-70.

డా.ఎం.గేయానంద్ః ఎట్లా సార్? ఇది ముఖ్యమైన విషయం కాదా? ఇది అనంతపురం జిల్లాకు సంబంధించి చాలా కీలకమైన అంశం. రాయలసీమకు సంబంధించిన ముఖ్యమైన విషయం సార్. (మైకు లేదు)

MR.CHAIRMAN: Geyanand garu.. nothing will go on record. Why are you talking?

డా.ఎం.గేయానంద్ః మీ ఇష్టం సార్. ఎట్లా సార్ ఇది? పోలీసుల మీద చర్యలు తీసుకోమని చెప్పండి సార్. పోలీసులు ఎట్లా అక్కడ అరెస్టు చేశారు? బహిరంగ సభ పెట్టుకుంటే వాళ్లకు ఇబ్బంది ఏమిటి? వాళ్లకు పర్మిషన్ ఇవ్వడానికి ఇబ్బంది ఏమిటి? జాతీయ నాయకుడైనటువంటి ప్రకాశ్ కారత్ గారు మా జిల్లాకు వస్తే ఆయన్ను అవమానపరిచి పంపించమంటారా? (మైకు లేదు)

MR.CHAIRMAN: This is not good.

(ఈ సందర్భంలో సభ్యులు డా.ఎం.గేయానంద్ గారు పోడియం వద్దకు వచ్చారు)

MR.CHAIRMAN: Please, go to your Seat.

డా.ఎం.గేయానంద్ః ఎట్లా సార్ ఇది? Let the Government respond Sir.

MR.CHAIRMAN: I am allowing you to give notice under Rule-70.

డా.ఎం.గేయానంద్ః గవర్నమెంట్ తరఫున మంత్రులు ఎవరో ఒకర్ని చెప్పమనండి సార్.

MR.CHAIRMAN: No, I am not allowing any of the Ministers.

డా.ఎం.గేయానంద్ః ప్రజలకు సంబంధించిన సమస్యలు ఇవి.

మిస్టర్ ఛైర్మన్ః అన్నీ ప్రజలకు సంబంధించిన సమస్యలే.

డా.ఎం.గేయానంద్ః ఎట్లా అవుతుంది సార్? నిన్న, ఈరోజు అక్కడ పోలీసుల నిర్బంధం జరుగుతుంటే, మేం ఇక్కడ కూర్చుని ఏం చెయ్యాలి సార్? (మైకు లేదు)

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (నామినేటెడ్)ః సోలార్ పవర్ కూడా ప్రజల కోసమేనండీ.

డా.ఎం.గేయానంద్ః సోలార్ పవర్ ప్లాంటులో ఒక్క ఉద్యోగం కూడా రాదు సార్. సోలార్ పవర్ ప్లాంటును అనంతపురం జిల్లా ప్రజల కొరకు పెట్టడం లేదు. సోలార్ పవర్ ప్లాంట్లు అనంతపురం జిల్లా ప్రజల కోసం పెడుతున్నామని వాళ్లని చెప్పమనండి. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వల్ల అనంతపురం జిల్లాకు ఏం ఉపయోగం ఉంది? సోలార్ పవర్ వల్ల అనంతపురం జిల్లాకు ఏం ప్రయోజనం ఉందో చెప్పండి. (మైకు లేదు)

MR.CHAIRMAN: Nothing will go on record. Please, go to your seat.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు)ః మేము మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. మీరు అనంతపురం వాళ్లని మాట్లాడనివ్వరు, మంత్రులను కూడా మాట్లాడనివ్వరు. (మైకు లేదు)

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం)ః సార్, మేమిక్కడ నోరు మూసుకుని ఉండటానికి ఉన్నామా? ఇదేం పద్ధతి సార్?

MR.CHAIRMAN: Please, go to your seats. రూల్ 70 క్రింద నోటీసు ఇవ్వండి.

డా.ఎం.గేయానంద్ః ఒక పాయింట్ చెప్పమని చెప్పండి సార్.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః మా నోరు మూయించి మీరు దేశాన్ని అభివృద్ధి చేస్తారా?

డా.ఎం.గేయానంద్ః అనంతపురం జిల్లాకు సోలార్ పవర్ అవసరం లేదు. ఎందుకంటే.. అనంతపురం జిల్లాలో వేల ఎకరాలు భూములు తీసుకున్నారు.(మైకు లేదు)

MR.CHAIRMAN: I am not allowing. Nothing will go on record.

డా.ఎం.గేయానంద్ః ప్రజల భూములు వేల ఎకరాలు అనంతపురం జిల్లాలో తీసుకుంటున్నారు. కానీ, ఎన్ని ఉద్యోగాలు వస్తున్నాయి సార్? ఎన్ని ఉద్యోగాలు వస్తున్నాయో చెప్పమని చెప్పండి సార్. (మైకు లేదు)

MR.CHAIRMAN: No… No… I am not allowing. Please, go to your seat. No… No… I am not allowing.

Dr.M.GEYANAND: I am going on record Sir. మాకు సోలార్ పవర్ అవసరం లేదు. మా ప్రజలు వద్దని చెబుతున్నారు. సోలార్ పవర్ వల్ల ఎట్లా, ఏం ఉపయోగముందో చెప్పండి. మాకు దీని మీద చెప్పవలసిందే. (మైకు లేదు)

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, శ్రీ ఎం.వి.ఎస్.శర్మ, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం మరియు శ్రీ బొడ్డు నాగేశ్వరరావు గార్లు పోడియం వద్దకు వచ్చారు)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః మేము మిగతా విషయాలు మాట్లాడటం లేదు. మీటింగ్ పెట్టుకోవడానికి పర్మిషన్ ఎందుకు ఇవ్వరు? పర్మిషన్ ఇవ్వడానికి కూడా అభ్యంతరం ఏమిటి? అసలు ప్రజలతో మాట్లాడనివ్వరా అని అడుగుతున్నాను. (మైకు లేదు)

డా.ఎం.గేయానంద్ః జాతీయ పార్టీలు మాట్లాడటానికి పర్మిషన్ ఇవ్వరా సార్? రైతులకు బహిరంగ సభ నిర్వహించుకోవడానికి పర్మిషన్ ఇవ్వలేదు. అక్కడుండే డీఎస్పీ ..

మిస్టర్ ఛైర్మన్ః సుబ్రహ్మణ్యం గారూ..

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః పర్మిషన్ ఇవ్వడానికి ఏమిటి ఇబ్బంది? వాళ్లు చెప్పేది వాళ్లు చెప్పుకుంటారు. ఏం మాట్లాడతారు వాళ్లు? డెమోక్రసీలో ఎవరు చెప్పేది వాళ్లు చెప్పుకునే అవకాశమివ్వాలి. మేమీమీ వేరే విషయాలు మాట్లాడటం లేదు. మీరు అవకాశమివ్వాలి. మాకు ఇక్కడన్నా మాట్లాడేందుకు అవకాశమివ్వండి, లేదా అక్కడన్నా అవకాశమివ్వండి. ఇక్కడ ప్రజలతోనన్నా మాట్లాడే అవకాశమివ్వండి, అక్కడన్నా అవకాశమివ్వండి. ఇక్కడా అవకాశం ఇవ్వరు, అక్కడా అవకాశం ఇవ్వరు. మా నోరు నొక్కేస్తారా? (మైకు లేదు)

MR.CHAIRMAN: You come under Rule – 70. Then, I will allow.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః మీరు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

SRI.M.V.S.SARMA: Sir, the Government is not following any rule. గవర్నమెంటుకు ఏ రూలూ లేదు. వాళ్లకు రూల్సు, రెగ్యులేషన్స్ అక్కర్లేదు. రూల్స్ అన్నీ ఇక్కడ మాలాంటి వాళ్లకే. ఇదేమి అన్యాయం సార్? (మైకు లేదు)

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః మేము ఏది అడిగినా గొంతు నొక్కేస్తుంటే ఎట్లా సార్?

డా.ఎం.గేయానంద్ః సార్, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే సార్.

MR.CHAIRMAN. You have wasted the time of the House.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః సార్, ఇక్కడకు (పోడియం వద్దకు) మేం ఎందుకు వచ్చాము? అక్కడ మీటింగ్ పెట్టుంటే మేము ఇక్కడకు రాం కదా? అక్కడ మీటింగ్ పెట్టుంటే ఇక్కడకు వచ్చుండే వాళ్లం కాదు గదా? (మైకు లేదు)

MR.CHAIRMAN: Nothing will go on record.

డా.ఎం.గేయానంద్ః మనమంతా ప్రజలు పంపిస్తేనే ఇక్కడకు వచ్చాము కదా.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః అక్కడి ప్రజలకు మేం ఏం జవాబు చెప్పాలి సార్?

మిస్టర్ ఛైర్మన్ః సుబ్రహ్మణ్యం గారూ.. మీరు నోటీసు ఇవ్వండి. I will post it.

డా.ఎం.గేయానంద్ః సార్, అక్కడుండే పోలీసులు కలెక్టర్ పర్మిషన్ తీసుకుని బహిరంగ సభకు నిరాకరించారేమో అడగండి సార్.

(గౌరవ ఛైర్మన్ సూచన మేరకు పోడియం వద్దకు వచ్చిన సభ్యులు తమ, తమ స్థానాలకు తిరిగి వెళ్లారు)

MR.CHAIRMAN: Balasubramanyam garu… you please come with a motion, I will post it. Now, I will take up Question Hour. ఇది మొదటి నుండి షరా మామూలే. Rajendra Prasad garu… please put your question.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః మామూలే అంటే ఏమిటి? ఏది మామూలు? బహిరంగ సభ నిర్వహించడాన్ని వ్యతిరేకించడం మామూలా?

డా. ఎం.గేయానంద్ః సార్, మేము ఏ విషయాలకీ పోడియం దగ్గరకు రాము.

మిస్టర్ ఛైర్మన్ ః రూల్ 70 క్రింద మీరు నోటీసు ఇవ్వండి. నేను పోస్ట్ చేస్తాను.

డా. ఎం.గేయానంద్ః మామూలు విషయాలకు పోడియం దగ్గరకు రాము సార్. ఇది మామూలు విషయం ఎట్లా అవుతుంది? This is such a serious issue. (మైకు లేదు)

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు)ః ఎక్కడ పడితే అక్కడ సభలు పెట్టుకోవడానికి 144 సెక్షన్ అంటే..

మిస్టర్ ఛైర్మన్ ః నేను పోస్ట్ చేస్తానని అన్నాను కదా. టైం వేస్ట్ చేయొద్దు.

శ్రీ సి.రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం)ః సార్, ఇటువంటి కామెంట్స్ ఛైర్ నుండి వస్తే ఎట్లా?

మిస్టర్ ఛైర్మన్: నేను పోస్ట్ చేస్తాను అని అన్నాను కదా? ఇంకేమిటి.

SRI.C.RAMACHANDRAIAH: Sir, how do we receive such comments from the Chair? షరా మామూలే అంటే ఏమిటి సార్ ఇది?

మిస్టర్ ఛైర్మన్: లేకపోతే ఏమిటండీ? నేను చెబుతూనే ఉన్నాను కదా.

SRI.C.RAMACHANDRAIAH: Sir, you should have allowed him for a couple of minutes. You have already wasted 5 minutes. 5 నిమిషాలు మీరు వేస్ట్ చేశారు, 2 నిమిషాలు ఆయన సబ్జెక్టు చెప్పుంటే సరిపోయేది. కానీ, ఇంత రిడిక్యులస్ కామెంట్ ఏమిటి సార్? (మైకు లేదు)

MR.CHAIRMAN: I must learn from you.

శ్రీ సి.రామచంద్రయ్య: మీరు అన్న మాట ఎంత మాట సార్?

మిస్టర్ ఛైర్మన్: నేను మొదటే చెప్పాను కదా. రూల్ 70 క్రింద పోస్ట్ చేస్తాను అని. అది మీరు మర్చిపోయారు.

SRI.C.RAMACHANDRAIAH: Sir, you should have dealt with very tactfully. మీరు అక్కడ నుండి అటువంటి కామెంట్ చేస్తే ఏమనిపిస్తుంది? (మైకు లేదు)

MR.CHAIRMAN: Now, Minister for Roads and Buildings.

ఉ.10.10 & 10.20

**(2)ప్రశ్నోత్తరాలు :**

**విజయవాడ మరియు అమరావతి చుట్టుప్రక్కల రింగ్‌రోడ్లు**

ప్రశ్న నెం.8665 (1)
శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) విజయవాడ, రాజధాని అమరావతి చుట్టూ రింగ్‌రోడ్డులు వేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, ఆ వివరాలు తెలపండి.

ఇ) పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది ?

గౌరవ రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖామాత్యులు (శ్రీ సిద్దా రాఘవరావు):

అ) అవునండీ.

ఆ) 180 కి.మీ. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం ఆక్రమణలు లేని భూమిని (దారిహక్కు) సమకూర్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించాలనే షరతుకు లోబడి ఎన్‌హెచ్‌డిపి VIIవ దశ క్రింద రూ.19,700 కోట్ల ఆర్థిక సహాయంతో పై ఔటర్ రింగ్ రోడ్డును పరిశీలించడమవుతుందని 10-10-2014 తేదీ గల లేఖ ద్వారా రోడ్లు, రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది.

ప్రతిపాదిత 180 కి.మీ. ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆక్రమణలు లేని భూమిని (దారి హక్కు) సమకూర్చడానికి అంగీకరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణా, రోడ్లు, & భవనాల శాఖ 25-04-2015వ తేదీ గల లేఖ ద్వారా రోడ్లు, రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖకు తెలియజేయడమే కాకుండా, ఈ పనిని ఎన్‌హెచ్‌డిపి VIIవ దశలో చేర్చాలని కోరింది.

అలైన్‌మెంట్‌ను ఖరారు చేసి, జాతీయ రహదారిగా ప్రకటించడం కోసం మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపాలని 02-12-2015 తేదీ గల లేఖ ద్వారా రోడ్లు, రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖను కోరింది.

ఎన్‌హెచ్‌డిపి VIIవ దశ క్రింద డిపిఆర్ తయారీ కోసం ప్రక్రియను ప్రారంభించడానికి మరియు ఎన్‌హెచ్‌ఎఐ ద్వారా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం సిఆర్‌డిఎ సమకూర్చినట్లుగా అలైన్‌మెంట్ ప్లాన్ మరియు మ్యాప్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ 09-12-2015 తేదీ గల లేఖ ద్వారా రోడ్లు, రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖకు సమర్పించింది.

ఇ) డిపిఆర్ తయారీ కోసం ఎన్‌హెచ్‌డిపి VIIవ దశ క్రింద దానిని పరిశీలించడం కోసం అవసరమైన చర్య తీసుకోవాలని, 02-12-2015 తేదీగల లేఖ ద్వారా కొత్త ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ రోడ్లు, రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ ఎన్‌హెచ్‌డిఎఐని కోరింది.

ఈ పనిని నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయాలని తాత్కాలికంగా అంచనా వేయడమయింది.

శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్ (స్థానిక సంస్థలు, కృష్ణా): అధ్యక్షా, విజయవాడ పట్టణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ తరువాత అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న నగరం. ఈ విషయం అందరికీ తెలిసినదే. కాని దురదృష్టకరమైన విషయం ఏమిటంటే.. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఈ నగరం పూర్తి నిర్లక్ష్యానికి గురయింది. విజయవాడ ఆసియాలోనే ఒక అతిపెద్ద రైల్వే జంక్షన్‌గా పేరు పొందింది. అలాగే, ఎన్‌హెచ్ 5 & 9 రెండు నేషనల్ హైవేస్ వచ్చి విజయవాడ సిటీలోని బెంజి సర్కిల్ వద్ద కలుస్తాయి. కాని, ఎన్‌హెచ్ 5 & 9 లను అనుసంధానిస్తూ, రింగ్‌రోడ్డును

నిర్మించకపోవడం వల్ల ఈ రోజు విజయవాడ రాజధానిగా మారిన తరువాత ఆ ఇబ్బంది గురించి బాగా తెలుస్తోంది. గతంలో కూడా ఇబ్బందిగా ఉన్నప్పటికీ, ఇప్పుడు సీమాంధ్రకు రాజధానిగా మారిన తరువాత ఈ ఇబ్బంది తీవ్రంగా మారింది. దానిని ప్రభుత్వం గుర్తించి, పూర్తి స్థాయిలో రింగురోడ్డు వేగంగా నిర్మాణం కొరకు చర్యలు తీసుకున్నామని తెలిపిన మంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తూ, దీనిని నాలుగు సంవత్సరాలలో కాకుండా, రెండు సంవత్సరాలలో పూర్తి చేయడానికి అవకాశం ఉందేమో పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సిద్దా రాఘవరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్లు, నాలుగు సంవత్సరాలు కాకుండా రెండు సంవత్సరాలలో పూర్తిచేయడం చాలా కష్టమైన పని. ఇంకా డిపిఆర్ వంటి కొన్ని రిపోర్టులు కూడా రావలసి ఉంది. అవి అందిన తరువాత ప్రక్రియ విధానం పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ సందర్భంలో మీద్వారా ప్రభుత్వాన్ని ఒక క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. రింగురోడ్డు నిర్మాణం అత్యంత ఆవశ్యకము. రింగురోడ్డు నిర్మాణం అనేది రాజధాని అభివృద్ధికి తొలి మెట్టుగా ఉంటుంది. కాని, Environmental Clearance ఇంకా రాలేదనేది ప్రముఖంగా వినపడుతుంది. బిల్డింగులు కట్టాలన్నా, రోడ్లు వెయ్యాలన్నా అంతకు ముందు నుండే కొంత సంకోచం ఉంది. అది ఉండాలి. ఒక వేళ ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వస్తే ఆ అనుమతి కాపీని మాకు కూడా అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సిద్దా రాఘవరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు అడిగిన దానికి.. డిపిఆర్‌లు, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ మొదలైనవన్నీ ప్రాసెస్‌లో ఉన్నాయి. అవి పూర్తయిన తరువాత కాపీని తప్పకుండా గౌరవ సభ్యులందరికీ పంపించడం జరుగుతుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : సర్, గ్రీన్ ట్రిబ్యునల్‌లో దీనికి సంబంధించి లిటిగేషన్ జరుగుతున్నది. అక్కడ లిటిగేషన్ జరిగేటప్పుడు ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ తీసుకున్నామని మన అడ్వకేట్స్ అఫిడవిట్స్ ఫైల్ చేశారు. వాళ్లు అడిగిన ప్రశ్న ఏమంటే, subject to correction that if it is 1.15 lakh Sft, the State Environmental Committee can give the clearance. If it is beyond that, then the Central Committee has to give the permission. If you have got such permission, you keep it in the website and you can do it within five minutes. Till such time, no activity should be carried on. దానికి సంబంధించి నా దగ్గర కాపీ కూడా ఉంది. ప్రధానమంత్రి గారు వచ్చి ఫౌండేషన్ స్టోన్ వేశారు. వాళ్లది మాకు అబ్జెక్షన్ లేదు. వాళ్లు చూసుకుంటారు. But, this matter has been referred to the five member bench of the Hon'ble Supreme Court. ఇంత పెద్ద సమస్య ఉన్నప్పుడు మీరు దాన్ని పరిష్కరించే ప్రయత్నం చేయకుండా, you have filed wrong affidavit before the Green Tribunal.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ ః అధ్యక్షా, నేను అడిగింది రింగ్ రోడ్డు నిర్మాణం గురించి. రామచంద్రయ్య గారు వేరే సబ్జెక్ట్ గురించి చెబుతున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, నేను ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. ఆలస్యం జరుగుతున్నది, త్వరగా సాల్వ్ చేసుకోండని చెబుతున్నాను. ఉమ్మారెడ్డి గారు అడిగిన ప్రశ్నకు అనుబంధంగా నేను చెబుతున్నాను. This matter has been referred to the five member bench of the Hon'ble Supreme Court. మా సలహా ఏమిటంటే.. the Government should take it very seriously. మా దగ్గర పర్మిషన్ ఉందని మీరు ఒప్పుకున్నారు. జడ్జి గారు వెబ్‌సైట్‌లో పెట్టమంటే పెట్టడం లేదు. ఎందుకంటే.. దానికి సంబంధించి అనుమతి పత్రాలు రాలేదు కాబట్టి . సార్, మాకు తెలిసినంత మటుకు ఆ ప్రాంతంలో ప్లాన్స్ అప్లై చేసింది ఒక్క మురళీ మోహన్ గారే. ఆయన ఒక్కరికే పర్మిషన్ ఇచ్చారు. No organization or no individual has applied for permission. అందువల్ల ఇంతవరకు మన అప్లికేషన్లే లేకుంటే, వారు ఏ విధంగా క్లియర్ చేస్తారు? ఇది ఎన్విరాన్‌మెంట్‌కి సంబంధించిన విషయం. ప్రభుత్వం దీన్ని సీరియస్‌గా తీసుకోవాలి. మామూలు అంశం కాదు. తమిళనాడు రాష్ట్రంలో కరుణానిధి గారు అసెంబ్లీ కడితే ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ లేకపోయేటప్పటికి జయలలిత గారు ముఖ్యమంత్రి అయిన తరువాత దానిని ఆసుపత్రిగా convert చేసి వేరేచోట ఫౌండేషన్ వేశారు. Environmental Clearance లేకపోవడం వల్ల, ఒకటిన్నర సంవత్సరం అయినా వారు ఏ పనీ చేయలేకపోతున్నారు. Sir, it is my advice. It is a very serious issue. సులభంగా జరిగిపోయేదాన్ని కాంప్లికేట్ చేసుకున్నారు. అందువల్ల దానిపైన డిలిజెన్స్ పెట్టి సాల్వ్ చేసుకోమని అంటున్నాను.

శ్రీ సోము వీర్రాజు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, రాజేంద్ర ప్రసాద్ గారు ప్రవేశపెట్టినటువంటి అంశం దాదాపు రూ.20,000 కోటట్లో రింగ్ రోడ్లు వేయడం కొరకు వారు ప్రతిపాదన చేశారు. గతంలో నేషనల్ హైవేస్‌కి సంబంధించి ఆంధ్ర రాష్ట్రంలో నితిన్ గడ్కరీ గారు రింగ్‌రోడ్‌తో పాటు, కర్నూల్ నుండి విజయవాడకు, కడప నుండి విజయవాడకు, అనంతపురం నుండి రాష్ట్ర రాజధానికి నాలుగు గంటలలో చేరే విధంగా, కత్తిపూడి నుండి ఒంగోలుకు అతి తక్కువ సమయంలో చేరుకొనే విధంగా విడిపోయిన రాష్ట్రాన్ని త్వరితగతిన అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో ప్రతిపాదించారు. మిత్రులు రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు పరిపాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని చెబుతాను. లగడపాటి రాజగోపాల్‌గారు విజయవాడకు పది సంవత్సరాలు ఎం.పి.గా ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడినటువంటి వ్యక్తి ఒక ఫ్లై ఓవర్ వేయించలేని పరిస్థితిలో, నానిగారు వెళితే, నితిన్ గడ్కరీగారు మూడు నిమిషాల్లో రూ.356 కోట్లు ....

(అంతరాయం)

నన్ను మాట్లాడనివ్వండి అధ్యక్షా. అనేకమైనటువంటి అవాస్తవమైన అంశాలు ఇక్కడ ప్రస్తావించబడుతున్నాయి. నేను వాస్తవమైన విషయాలు మాట్లాడుతున్న సందర్భంలో

మీరు నన్ను అనుమతించకపోతే ఎలా అధ్యక్షా? ఈ విధంగా మూడు నిమిషాల్లో రూ.356 కోట్లు ఇవ్వడమే కాకుండా, జల రవాణాకు రూ.3500 కోట్లు, రాజోలు దగ్గర ఒక వంతెన ఏర్పాటు చేయడానికి రూ.1900 కోట్లు మంజూరు చేశారు. అటువంటి మంత్రిగారిని అభినందిస్తూ ఒక తీర్మానం పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ సిద్దా రాఘవరావు ః అధ్యక్షా, ఏది ఏమైనప్పటికి, డిపిఆర్ పూర్తయిన తరువాత ఓఆర్ఆర్ కొరకు అన్ని క్లియరెన్సులు తీసుకోవడం జరుగుతుంది. ఏదైనప్పటికి కూడా ఒక పద్ధతి ప్రకారం చేసుకుంటూ ముందుకు పోతాం.

## గుంటూరు నుండి పిడుగురాళ్ల వరకు నాలు లైన్ల రోడ్డు

ప్రశ్న నెం. 8558 (2)
సర్వశ్రీ మహ్మద్ జానీ, పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన రవాణ, రోడ్లు మరియు భవనాల శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గుంటూరు నుండి పిడుగురాళ్ల రోడ్డును నాలుగులైన్ల రోడ్డుగా మార్చే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?
ఆ) అయితే, ఆ ప్రతిపాదనలను ఎప్పటిలోగా అమలుచేయడమవుతుంది?

గౌరవనీయులైన రవాణ, రోడ్లు మరియు భవనాల శాఖమంత్రి ( శ్రీ సిద్దా రాఘవరావు) :

అ) అవునండీ.
ఆ) సేకరణ రెండు నెలలలో ప్రారంభించడమవుతుంది. పనిని ఒక సంవత్సరం లోపు ప్రారంభించడమవుతుంది.

శ్రీ మహ్మద్ జానీ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇది ముఖ్యమైన రోడ్డు. గుంటూరు నుండి హైదరాబాద్‌కు వెళ్లే రోడ్డు. హైదరాబాద్ నుండి పిడుగురాళ్ల దాకా హైవే ఉంది. పిడుగురాళ్ల నుండి గుంటూరు మధ్య నాలుగు లైన్ల రహదారిగా మార్చే విషయంలో చేస్తానని సంవత్సరం క్రితం మంత్రి గారు జవాబు ఇచ్చారు. దాని మీదనే నేను ఈ ప్రశ్న అడిగాను. మంత్రి గారు శ్రద్ధ తీసుకొని త్వరగా ఈ రోడ్డు పూర్తి అయ్యేటట్లు చూడాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సిద్దా రాఘవరావు ః అధ్యక్షా, కొండమూడు-పేరేచర్ల మధ్యన ఉన్న రోడ్డు దాదాపు 49 కిలోమీటర్లు. ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ.525కోట్లు. దీనిలో రూ.210 కోట్లు భూ సేకరణకు, అక్కడున్న వారి తరలింపుకు ఖర్చు అవుతుంది. అందుకనే ఈ ఏరియాను కూడా టోల్ మరియు యాన్యువిటీ పద్ధతిలో పెట్టాలనుకుంటున్నాము. ఈరోజు రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి బాగా లేదు. దాని వల్ల కొన్నింటిని

పిపిపి పద్ధతిలోను, మరికొన్నింటిని బిఓటీ పద్ధతిలోను  మరియు యాన్యువిటీ పద్ధతిలో చేసే విధంగా ముందుకు  పోతున్నాము. ఆ పద్ధతిలోనే ఈ రోడ్డును టేకప్ చేస్తున్నాము. ఈ రోడ్డు గురించి టెక్నో ఎకనమిక్ ఫీజిబుల్ స్టడీస్ తయారు చేసిన రిపోర్టును ఆర్థిక శాఖకు సమర్పించడం జరిగింది. ఆ రిపోర్టు ప్రస్తుతం ఆర్థిక శాఖలో ఉంది. ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిన వెంటనే పనులు మొదలు పెట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## విశాఖపట్టణంలో బాక్సైట్ త్రవ్వకం

ప్రశ్న నెం. 8608 (3)
సర్వశ్రీ బి. చంగల్ రాయుడు, పి.జె. చంద్రశేఖర్ రావు, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన మహిళా సాధికారత, శిశు సంక్షేమం, వికలాంగులు  & వయోవృద్ధుల సంక్షేమం, గనులు & భూ గర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) వైజాగ్ చుట్టు ప్రక్కల బాక్సైట్ గనుల త్రవ్వకం కార్యకలాపాల కోసం జారీ చేసిన ఉత్తరువును నిలిపివేయడమయిందా?

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

ఇ) వైజాగ్‌లో ఏర్పాటైన పరిశ్రమలకు  అవసరమైన ముడి ఖనిజం పరిమాణం ఎంత?

ఈ) ఆ పరిశ్రమలకు ముడి ఖనిజాన్ని సమకూర్చడానికి తీసుకున్నచర్యలేమిటి?

గౌరవనీయులైన మహిళా సాధికారత, శిశు సంక్షేమం మరియు వికలాంగులు & వయోవృద్ధుల సంక్షేమం, గనులు & భూ గర్భ శాఖ మంత్రి  (శ్రీమతి పీతల సుజాత) ః

అ) లేదండీ.
వైజాగ్ చుట్టు ప్రక్కల బాక్సైట్ గనుల త్రవ్వకం కార్యకాలాపాల కోసం ఎటువంటి ఉత్తర్వులను జారీ చేయలేదు.  2వ దశ అటవీ ఆమోదం మరియు మెసర్స్ ఎ.పి.మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్‌కు భూమిని మళ్లించడానికి మాత్రమే ప్రభుత్వ పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ ఇటీవల 05.11.2015 తేదీగల జీ.ఓ.ఎం.ఎస్.నెం. 97ను జారీ చేసింది.

అ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఆ) అల్యూమినా రిఫైనరీకి సంబంధించిన ఒక పరిశ్రమను మెస్సర్స్ అన్‌రాక్ అల్యూమినియం లిమిటెడ్ ఏర్పాటు చేసింది. వారికి సంవత్సరానికి 3.8 మిలియన్ టన్నుల బాక్సైట్ అవసరమవుతుంది.

ఇ) ఇప్పటివరకు మెసర్స్ ఎ.పి. మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ అటవీ, పర్యావరణం వంటి ఆమోదాలను పొందింది.  అయితే, స్థాపన సమ్మతి (సిఎఫ్ఇ), నిర్వహణ సమ్మతి (సిఎఫ్ఓ) వంటి ఆవశ్యత అనుమతులను ఇంకా పొందవలసి ఉంది. అందువల్ల వారికి ఎటువంటి ముడి ఖనిజాన్ని సమకూర్చలేదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, కేంద్రం ఇచ్చినటువంటి అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ జారీ చేసింది. ఆ జీ.ఓను మూడవ వారంలో లేక నాల్గవ వారంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో చర్చించి మేము దానిని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నామని ఆనాటి పబ్లిక్ రిలేషన్స్ మంత్రి గారు ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్‌లో చెప్పడం జరిగింది. దానిని మనందరం కూడా చూశాం. మంత్రివర్గ సమావేశంలో దీని గురించి చర్చించి మేము ఆపుదల చేస్తున్నామని చెప్పారు. బాక్సైట్ త్రవ్వకానికి అనుమతిస్తూ జారీ చేసిన జీ.ఓ అయితే వచ్చింది కాని, ఆపుదల చేసినట్లుగా జీ.ఓ మాత్రం రాలేదు. మంత్రి గారు ఇచ్చిన సమాధానం కూడా అదే విధంగా వచ్చింది. ప్రభుత్వం దానిని ఆపనప్పుడు తాత్కాలికంగా జీ.ఓను అబయెన్స్‌లో పెట్టామని చెప్పడం ఎందుకు? మంత్రి గారు ప్రెస్ మీట్‌లో చెప్పారు కాబట్టి ఈ ప్రశ్న ఉత్పన్నమైంది. మంత్రి గారు చెప్పకుండా ఉంటే ఈ ప్రశ్న వచ్చేది కాదు. స్వయానా మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ఇది. As per rules prevailing, మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు జీ.ఓల రూపంలో వస్తాయి. దానికి సవరణ చేసుకోవచ్చు. అనుమతిస్తూ జారీ చేసిన జీ.ఓను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లుగా జీ.ఓ రాలేదు. ఈ ప్రభుత్వం పబ్లిక్‌ను misrepresent చేసింది. దీనిని మంత్రి గారు ఒప్పుకోవాలి.

రెండవది, 2000వ సంవత్సరంలోనే దుబాయ్ బేస్డ్ కంపెనీని ఆహ్వానించి బాక్సైట్ గనులున్నటువంటి ఆ మూడు జిల్లాలను విజిట్ చేసే అవకాశం కల్పిస్తూ ఇచ్చినటువంటి ఆర్డర్ కాపీని మీకు పంపిస్తున్నాను. దుబాయ్ కంపెనీతో తీసుకున్నటువంటి ఫోటోలు కూడా నేను మీకు పంపిస్తున్నాను. అంటే.. పాలకపక్షంలో ఉన్నప్పుడు ఒక నిర్ణయం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక నిర్ణయం. 2012 వ సంవత్సరంలో గవర్నర్ గారికి ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వ్రాసిన లెటర్ ఇది సర్. We, therefore, appeal His Excellency the Governor of A.P., Constitutional Authority to intervene for cancellation of the MoU.

(ఆర్డర్ మరియు ఫోటోలున్న పేపర్లను గౌరవ ఛైర్మన్‌కు అందజేశారు.)

సర్, ఆల్‌రెడీ ఇండస్ట్రీస్ వచ్చాయని ప్రభుత్వం ఒప్పుకుంటుంది. వాటి కోసం ముడి ఖనిజం ఇక్కడ లేనప్పుడు ప్రత్యామ్నాయంగా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి వాళ్లకు ఏమైనా ఏర్పాటు చేస్తారా? ఆ మైనింగ్ ఇండస్ట్రీని ఈ ప్రభుత్వం సేవ్ చేస్తుందా అని అడిగిన ప్రశ్నకు మంత్రి గారు సూటిగా జవాబు ఇవ్వకుండా తిరకాసు జవాబులు ఇచ్చారు.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, బాక్సైట్‌కు సంబంధించిన వ్యవహారంలో ప్రభుత్వం ఈ బాక్సైట్ త్రవ్వకానికి ఎలాగైనా సరే పర్మిషన్లు తీసుకొని కాని, ఒక కాలంలో మిగతా వారినందరిని కన్విన్స్ చేసి కానీ, మొత్తానికి బాక్సైట్‌ని వెలికి తీయడమనే ఒక లక్ష్యం వైపుగా పయనిస్తోందా? లేక బాక్సైట్ ఉన్నటువంటి ఆ కొండను త్రవ్వినందున పర్యావరణానికి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు, అక్కడ ప్రవహిస్తున్నటువంటి నదులకు నష్టం వాటిల్లి, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలు దాదాపు 25 సంవత్సరాలు పూర్తిగా ఎడారయ్యే అవకాశం ఉన్నటువంటి విషయాన్ని, పర్యావరణ విషయాన్ని పరిశీలించారా?

గిరిజనులకున్నటువంటి అటవీ హక్కుల చట్టం ప్రకారం కాని, పీసా చట్టం ప్రకారం కాని గ్రామ సభలు నిర్వహించి గ్రామ సభలలో దీని గురించి ఆమోదం పొందారా, లేదా? బాక్సైట్ త్రవ్వడమనే అంశాన్ని పూర్తిగా తిరస్కరించి, ఆ విషయాలు మొత్తాన్ని డ్రాప్ చేసేటటువంటి అవకాశం ఏమైనా ఉందా? దీనిపై గౌరవ మంత్రి గారిని సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇది చాలా controversial issue. మా ఒపీనియన్ చెబుతాను.

Madam, it is a first step in allowing the APMDC to excavate the Mineral. In your reply, it was stated that recently a G.O has been issued by the Government through Environment, Forest, Science & Technology Department for the second stage of Forest clearance and diversion of land. Sir, for what purpose our lands are being diverted? The land is being diverted for exploitation of the mineral. కాబట్టి మెరిట్స్ మీద పోవడం లేదు. ఒక స్ట్రక్చర్డ్ డిబేట్ కోసం అవకాశం ఇవ్వండి సర్.

**ఉ.10.30**

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, రామచంద్రయ్య గారు చెప్పినట్లు జీ.వో. నెం. 97ను సస్పెండ్ చేశారని మీడియాలో వార్తలు వచ్చాయి. అంటే, still it is alive. ఆ భావమే వస్తున్నది. కాబట్టి, ఆ జీవోని సస్పెండ్ చేశారా, క్యాన్సిల్ చేశారా అనే విషయంలో క్లారిటీ ఇవ్వాలి. ల్యాండ్ డైవర్షన్ అనేది ప్రశ్న కాదు. బాక్సైట్ త్రవ్వకాలు భవిష్యత్తులో నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ఈ ల్యాండ్‌ను డైవర్ట్ చేస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వం ఒప్పుకోవాలి. బాక్సైట్ త్రవ్వకాల విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? అసలు బాక్సైట్ త్రవ్వకం ప్రభుత్వ అజెండాలో ఉందా లేదా అనేది స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. గ్రామ సభలలో దీనికి ఆమోదం లేదు. ప్రభుత్వం ఏర్పాటై 19 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ కాన్‌స్టిట్యూట్ కాలేదు. ట్రైబల్స్‌కి సంబంధించిన బాక్సైట్ విషయం రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌లో ఉన్నది. ఈ అంశాన్ని గవర్నర్ గారు టేకప్ చేయాలి. గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడుగారు గవర్నర్ గారికి లేఖ వ్రాస్తూ, దీనిని టేకప్ చేయవద్దు మీ పరిధిలో ఉంది కాబట్టి మీరే దీన్ని అడ్డుకోవాలని కోరారు. అవసరమైతే రాష్ట్రపతి వరకూ ఈ విషయం వెళ్లవలసిన అవసరం ఉంది. ఇది కాంప్లికేటెడ్ ఇష్యూ. జి.వో. నెం. 97ను మేము పూర్తిగా ఆపరేట్ చేయడం లేదు, రద్దు చేసుకున్నామనే మాటను ప్రభుత్వాన్ని చెప్పమనండి.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : గిరిజనులకు సంబంధించి షెడ్యూల్డ్ ఏరియాలో ఏ నిర్ణయాలు తీసుకోవాలన్నా, శాసన మండలికి, పార్లమెంట్‌కు కూడా అధికారాలు లేవు. అలాగే, గవర్నరు గారు ఉత్తర్వులు ఇవ్వాలంటే ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ సలహా తీసుకోవాలనేది రాజ్యాంగ నిబంధన. ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిలే లేనప్పుడు ఆ ఆర్డర్ ఎలా valid అవుతుంది? దానికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ లేదు. దానిని ఎందుకు వేయలేదు? అది లేకుండా గవర్నరు గారు ఇచ్చే ఉత్తర్వులు

రాజ్యాంగం ప్రకారం చెల్లవు. కాబట్టి గిరిజన సలహా మండలి విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటి? విశాఖపట్టణంలోని ఏజెన్సీ ప్రాంతాన్ని సందర్శించేందుకు ముఖ్యమంత్రిగారితో సహా ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు అందరూ వచ్చినప్పుడు బాక్సైట్ త్రవ్వకాలు జరపడం లేదు అని చాలా క్లియర్‌గా చెబుతున్నారు. జి.వో. నెం. 97ను అమలు జరపడం లేదని చెబుతున్నారు. కాబట్టి జి.వో. నెం. 97ను రద్దు చేస్తారా లేదా అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : అధ్యక్షా, చెంగల్ రాయుడు గారు ఫ్యాక్టరీ పెట్టారు గానీ ఇంకా ఎందుకు బాక్సైట్ ఇవ్వడం లేదని అడుగుతున్నట్లు నాకు అర్థమైంది. తరువాత మాట్లాడిన చంద్రశేఖర రావు గారు బాక్సైట్ ఇచ్చేస్తే చాలా అన్యాయం జరిగిపోతుందని అన్నారు. శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారేమో చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడిన విషయాలు మాట్లాడుతున్నారు గానీ, 2008 మార్చి 13న వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు, ముఖ్యమంత్రిగా శాసనసభలో బాక్సైట్ త్రవ్వకాల గురించి ఇచ్చిన verbatim speech ఇక్కడ నా దగ్గర ఉంది. వెంకటేశ్వర్లు గారు ఎంతసేపూ గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారి గురించే మాట్లాడుతున్నారు. అల్టిమేట్‌గా నేను అడుగుతున్నదేమంటే, చెంగల్ రాయుడు గారు ఏం అడుగుతున్నారో స్పష్టత ఉండాలి. అప్పుడు దానిపైన మంత్రిగారు సమాధానం చెప్పవచ్చు. బాక్సైట్ త్రవ్వకాలు మొదలుపెట్టమని అడుగుతున్నారా, లేదా అన్‌రాక్ కంపెనీ అల్యూమినియం ఫ్యాక్టరీ గురించి మాట్లాడుతున్నారా అనేదానిపై నాకు క్లారిటీ రాలేదు. అందుకని నేను అడుగుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : ప్రభుత్వ క్లారిటీ గురించి మేము అడుగుతున్నామండీ.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : ప్రభుత్వం చాలా క్లారిటీతో ఉన్నది. కేంద్రంతో రాష్ట్రప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతోంది, ఏ నిర్ణయం ఇంకా తీసుకోలేదని మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. అక్కడున్న కంపెనీలపై మాకేమీ ప్రత్యేకమైన ఇంట్రస్ట్ లేదు. కానీ, ప్రతిపక్ష సభ్యులే కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారని నాకనిపిస్తున్నది. ప్రశ్న వేసిన చెంగల్‌రాయుడుగారికే క్లారిటీ లేదు.

( అంతరాయం)

శ్రీ బి. చెంగల్ రాయుడు: నాకు క్లారిటీ ఉంది కాబట్టే, నాకు సమాధానం వచ్చింది. అయితే, అది సక్రమంగా లేదని నేను మాట్లాడుతున్నాను. దీని మీద షార్ట్ డిస్కషన్ జరుగుతుంది. కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.

( అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్: అధ్యక్షా, నేను త్రవ్వమని ఇప్పుడు చెప్పటంలేదు, గవర్నమెంట్ చాలా ఓపెన్‌గా ఉన్నది, క్లియర్‌గా ఉన్నది. గిరిజన ప్రజల సంక్షేమం కోసం,

రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం సభ్యులందరి అభిప్రాయాలను తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెడుతుంది, అప్పటివరకు ముందుకెళ్లదని చెబుతున్నాను అధ్యక్షా.

(అంతరాయం)

నన్ను ప్రశ్న వేయనీయండి సర్. అధ్యక్షా, 2009లో రస్-అల్-ఖైమాకు అన్‌రాక్‌లో 30 శాతం వాటా పెట్టారు. 2012-13లో ఆ వాటా 13 శాతానికి తగ్గిపోవడం వాస్తవమేనా? అన్‌రాక్ అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రమోట్ చేసినటువంటి డైరక్టర్లలో, ఇటీవల వచ్చిన సి.బి.ఐ. కేసుల్లో, అప్పుడు ఉన్న ప్రభుత్వ పెద్దలకు వంద కోట్లు డైవర్ట్‌చేసి ఇచ్చారని, సి.బి.ఐ. కేసుల్లో ఇరుక్కున్న పెన్నా ప్రతాప్‌రెడ్డిగారు, he is the Chairman, not Director, పి. ప్రతాప్‌రెడ్డిగారు ..........

(అంతరాయం)

ఇంకా క్లారిటీ కావాలా? అంతసేపు మాట్లాడారు, ఒక్క నిమిషం వినండి. ఇంకా స్పష్టంగా చెప్పమంటే చెబుతాను. **********

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు)అన్నీ బయటకు వస్తాయి, వెనక్కి పోయేవాళ్లెవరూ లేరు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : (మైక్ లేదు) మాట్లాడనివ్వండి సార్. రెండు పార్టీల కథలు బయటకు వస్తాయి. మేం మధ్యలో ఉన్నాము. ఇద్దరూ ఒకటేనో, వేరు వేరో తెలుసుకునే అవకాశం వస్తుంది.

మిస్టర్ ఛైర్మన్: రాజేంద్రప్రసాద్ గారూ, మంత్రిగారు సమాధానం చెబుతారు.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్: వాళ్లకు అంతసేపు సమయమిచ్చి నాకు ఇవ్వకపోతే ఎలా? దయచేసి నన్ను మాట్లాడనివ్వండి సార్. శ్రీ పెన్నా ప్రతాప్ రెడ్డి గారు సిబిఐ ఎంక్వైరీలో ఉన్న మాట వాస్తవమేనా? ఉంటే ఆ ఎంక్వైరీ రిపోర్టు ఏమిటి? దానిపైన తీసుకున్న చర్యలేమిటి? రాష్ట్ర ప్రభుత్వం ఎలా ముందుకు వెళుతోందో చెప్పవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత: బాక్సైట్ అనేది గిరిజనులకు సంబంధించిన ఈ అంశం చాలా సున్నితమైనది. ********** ఫారెస్ట్ క్లియరెన్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సు, మైనింగ్ క్లియరెన్సు వంటి మొదటి దశ క్లియరెన్సులన్నింటికీ 2008లోనే బీజం వేసి గిరిజనుల మనసులలో అలజడి సృష్టించి చాలా గొడవలకి కారణమైంది ఆనాటి ప్రభుత్వమే అధ్యక్షా. ఆనాటి ప్రతిపక్షనేతగా శ్రీ చంద్రబాబు నాయుడు గారు గవర్నరు గారితో మాట్లాడింది కూడా వాస్తవమే. ఇందులో సీక్రెట్ ఏమీ లేదు.

******Unparliamentary expression, expunged from records as ordered by the Chair.

ఉ.10.40

అధ్యక్షా, గిరిజనులు అక్కడ బాక్సైట్ తవ్వకాలకు ప్రతికూలంగా ఉన్నారు కాబట్టి దానిని చూసుకుని మనం ముందుకు వెళ్లాలే తప్ప వారికి వ్యతిరేకంగా వెళ్లవద్దని అన్నారు. ఈవిషయంలో ఎటువంటి క్లియరెన్స్‌లు లేదా శాంక్షన్ల కోసం మేము కేంద్రప్రభుత్వానికి దరఖాస్తు చేయలేదు. ఆనాడే అనుమతులకోసం దరఖాస్తు చేసుకుంటే, అవన్నీ ఇప్పుడు రొటీన్‌లో రావడం జరిగింది. దానిపై అటవీశాఖ జి.వో.ను జారీచేసింది.

"వైజాగ్ చుట్టుప్రక్కల బాక్సైట్ గనుల త్రవ్వకం కార్యకలాపాల కోసం జారీచేసిన ఉత్తరువులను నిలిపివేయడమయిందా" అని గౌరవసభ్యులు ప్రశ్నించడం జరిగింది. అయితే, గనుల త్రవ్వకం ఎగ్జిక్యూషన్ కోసం మేము జి.ఓ.ను ఎప్పుడూ జారీచేయలేదు. ఎందుకంటే, అటవీ ప్రాంతం మొత్తానికి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మేజర్ రోల్ పోషిస్తోంది. బాక్సైట్ అనేది మేజర్ మినరల్ కాబట్టి అది రిజర్వ్ ఫారెస్ట్‌కు సంబంధించిన అంశం. కాబట్టి అంతా గవర్నమెంట్ ఆఫ్ ఇండియానే చూసుకుంటోంది. ఇప్పుడు అటవీశాఖ కూడా రొటీన్‌గానే జి.వొ.ను జారీచేసింది తప్ప ఎగ్జిక్యూషన్ కోసం ఎక్కడా మేము ఆదేశాలు ఇవ్వలేదు. జి.ఓ.నెం. 97 ను కేవలం డైవర్షన్‌కోసం మాత్రమే ఇవ్వడం జరిగింది.

మరొక ప్రశ్నగా "అయితే, అందుకు గల కారణాలేమిటి" అని కూడా గౌరవసభ్యులు అడిగారు. దానికి జవాబు ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు. "వైజాగ్‌లో ఏర్పాటైన పరిశ్రమలకు అవసరమైన ముడి ఖనిజం పరిమాణం ఎంత" అని అడిగిన ప్రశ్నకు 3.8 మిలియన్ టన్నుల బాక్సైట్ అవసరమవుతుందని సమాధానం చెప్పడం జరిగింది. "ఆ పరిశ్రమలకు ముడి ఖనిజాన్ని సమకూర్చడానికి తీసుకున్న చర్యలేమిటి" అని కూడా గౌరవసభ్యులు అడిగారు. అక్కడ పనిచేయడానికి వారికి మనం అనుమతినే ఇవ్వలేదు, ముడిసరుకు ఎలా సప్లై చేస్తాము?

ఈ జి.ఓ. వచ్చిన తర్వాత కొంతమంది ప్రతిపక్షసభ్యులు, కొంతమంది గిట్టనివారు గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోవడానికి కానివ్వండి, మొత్తంమీద ఏవిధంగా ఆలోచించినా అది ఒక సున్నితమైన అంశం కాబట్టి గిరిజనుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉంది కాబట్టి వారంతా ముందుకు వచ్చి బాక్సైట్ గనుల తవ్వకాలకు వ్యతిరేకం అని చెప్పడం జరిగింది. గిరిజనుల మనోభావాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఏ విషయంలోనూ ముందుకు వెళ్లదని నేను తమరిద్వారా స్పష్టంచేస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లో రహదారులను నిర్మించాలి, వారి ఆరోగ్యాన్ని కాపాడాలి, వారి పిల్లలకోసం పాఠశాలలను నెలకొల్పాలి, వారికి జీవనోపాధిని కల్పించాలి. కాబట్టి వారి భాగస్వామ్యంతోనే వారి అభివృద్ధి కోసం కృషిచేయాలి తప్ప వారికి వ్యతిరేకంగా ఏదీ చేయకూడదనేది ప్రభుత్వం యొక్క ముఖ్యోద్దేశం. క్రిందిస్థాయిలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది కాబట్టి గౌరవసభ్యుల సలహాలు, సూచనలను కూడా తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఒక వైట్‌పేపర్‌ను రిలీజ్ చేయడం జరిగింది. కాబట్టి గౌరవసభ్యులందరూ కూడా వారి సలహాలు, సూచనలు ఇచ్చినట్లయితే వాటి ప్రకారం మేము ఒక నిర్ణయం తీసుకుని ముందుకు వెళ్లడానికి వీలుంటుంది.

అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ వెంకట బాబు రాజేంద్రప్రసాద్ గారు అడిగినట్లు, గతంలో దీనికి బీజం వేసింది ఎవరో, ఎవరు ఏమేం చేశారో, గిరిజనుల గుండెల్లో ఎవరు చిచ్చురేపారో, బాక్సైట్ తవ్వకం విషయంలో బినామీ ఎవరో, మొదలైన విషయాలన్నీ బయటకు రావాలంటే తమరు అనుమతిస్తే ఈ అంశంపై చర్చను చేపట్టడానికి మేము సిద్ధంగా ఉన్నామని తమరిద్వారా నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, "బాక్సైట్ తవ్వకాలను నిలిపివేస్తున్నాము" అని ప్రకటించాలని మేము అడిగాము. గతంలో అధికారంలో ఉన్నవారు చేసినా, ఇప్పుడున్న వారు చేసినా అంతా బాక్సైట్ గనుల తవ్వకాలకు సంబంధించిన విషయమే కదా? "మేము బాక్సైట్ గనులను తవ్వడం లేదు, గతంలో ఏ పాలసీమీద నిలబడ్డామో, ఈ పాలసీపై ఇప్పుడు కూడా నిలబడ్డాము" అని నిర్ద్వందంగా మంత్రిగారిని ప్రకటించమని నేను తమరిద్వారా కోరుతున్నాను. మంత్రిగారు ఆ రకంగా ప్రకటించలేనని అంటే ఈ చర్చకు అర్థంలేదు, మేము ఈసభలో ఉండవలసిన అవసరం కూడా లేదని చెప్పి వాకౌట్ చేయాలని మేము అభిప్రాయపడుతున్నామని తమరిద్వారా నేను మంత్రిగారికి తెలియజేస్తున్నాను. దయచేసి మంత్రిగారు ఆ విధంగా ప్రకటించాలి. ఎందుకంటే, ఆ ప్రభుత్వం అలా చేసింది. ఆనాడు మనమంతా దానిని తీవ్రంగా వ్యతిరేకించాము. ఆనాడు వాకౌట్ చేసిన వారిలో సభ్యులు శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ కూడా ఉన్నారు. మేమే ఆనాడు ఈ అంశాన్ని ముందుకు తెచ్చాము. వారంతా కూడా మాకు ఆనాడు మద్దతునిచ్చారు. ఇప్పుడు కూడా మాకు అదేవిధంగా ఈ విషయంలో మద్దతునివ్వాలని మేము వారిని కోరుతున్నాము.

శ్రీమతి పీతల సుజాత: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు మేమెవ్వరం కూడా గిరిజనుల మనోభావాలకు వ్యతిరేకంగా పనిచేయడం లేదని నేను చాలా స్పష్టంగా చెప్పాను. వారియొక్క భాగస్వామ్యంతో, వారి అనుమతితోనే ఏదైనా చేస్తే వారి ఉపాధికోసం మనమంతా కలిసి ఒక ఆలోచనతో ముందుకు వెళ్లాలని నేను తమరిద్వారా చెప్పడం జరిగింది. కాబట్టి వారికి వ్యతిరేకంగా ఎక్కడా మేము ముందుకు వెళ్లడం లేదు. మేము బాక్సైట్ గనుల తవ్వకం ఎగ్జిక్యూషన్ కోసం జి.వో. ఇవ్వలేదు. కేవలం డైవర్షన్ కోసం మాత్రమే జి.వొ.ను జారీచేయడం జరిగింది. కాబట్టి తమరు అనుమతిస్తే ఈ అంశంపై చర్చను చేపడదాము.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్.శర్మ, శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, డా.ఎమ్.గేయానంద్, శ్రీ బొడ్డు నాగేశ్వరరావు, శ్రీ రాము సూర్యారావు జి.వో.నెం. 97 ను రద్దుచేయాలని తమ తమ స్థానాలలో లేచి నిలబడి కోరారు.)

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: (మైకు లేకుండా) అధ్యక్షా, గిరిజనుల స్వయం ప్రతిపత్తిని కాపాడతారా, లేదా అనేది తేల్చి చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్: సభ్యులు సూచనలిచ్చిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు. బి.ఏ.సి.లో దానిపై ఒక నిర్ణయం తీసుకుందాము.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: (మైకు లేకుండా) అధ్యక్షా, జి.ఓ.నెం. 97 ను రద్దుచేస్తామని ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు.

శ్రీమతి పీతల సుజాత: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ అంశంపై సూచనలు, సలహాలు ఇచ్చిన తర్వాత ఈ విషయంలో ముందుకు వెళదామా, లేదా అని ఆలోచించవలసిన అవసరముంది.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: (మైకు లేకుండా) అధ్యక్షా, ముందుగా జి.ఓ.నెం. 97 ను రద్దుచేసి చర్చ పెట్టమనండి.

శ్రీమతి పీతల సుజాత: అధ్యక్షా, నేను ప్రతి ఒక్కరికీ అప్పీలుచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ అంశంపై వైట్‌పేపర్‌ను రిలీజ్ చేశారు. గౌరవ సభ్యులంతా తమయొక్క సలహాలు, సూచనలు మరియు భావాలను తెలియజేసినట్లయితే తప్పకుండా చర్చించి వాటికి అనుగుణంగా ఒక మంచి నిర్ణయం తీసుకుందాము. జి.ఓ.నెం. 97 ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా విధానం ప్రకారం ఇవ్వడం జరిగింది. ఇది బాక్సైట్ గనుల తవ్వకం ఎగ్జిక్యూషన్ కోసం కాదు.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు:(మైకు లేకుండా) అధ్యక్షా, ప్రశ్నకు సరైన సమాధానం రాలేదు.

మిస్టర్ ఛైర్మన్: ఈ ప్రశ్నకు 25 నిమిషాలకు పైగా సమయాన్ని కేటాయించాము. ఇంకా ఎంత సమయాన్ని ఇవ్వాలి?

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: (మైకు లేకుండా) అధ్యక్షా, జి.ఓ.నెం. 97 ను రద్దుచేయనందుకు నిరసనగా మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, శ్రీ ఎం.వి.ఎస్.శర్మ, శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, డా.ఎమ్.గేయానంద్, శ్రీ బొడ్డు నాగేశ్వరరావు, శ్రీ రాము సూర్యారావు గారు సభ నుంచి వాకౌట్ చేశారు.)

## అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు

ప్రశ్న నెం. 8764 (4)
శ్రీమతి పి.శమంతకమణి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మహిళాభివృద్ధి & శిశుసంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అద్దె భవనాలలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య ఎంత?

ఆ) అంగన్‌వాడీ కేంద్రాల కోసం శాశ్వత భవనాలను నిర్మించడానికి ఏదేని నిర్ణయాన్ని తీసుకున్నారా?

ఇ) అయితే, ఎప్పటిలోగా వాటిని నిర్మిస్తారు?

గౌరవనీయులైన మహిళాభివృద్ధి & శిశుసంక్షేమ శాఖ (శ్రీమతి పీతల సుజాత):

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 32,957 అంగన్‌వాడీ కేంద్రాలు (ఏ.డబ్ల్యు.సి.లు) అద్దె భవనాలలో పనిచేస్తున్నాయి.

ఆ) అవునండీ. కేంద్రప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. మరియు నాబార్డు – ఆర్.ఐ.డి.ఎఫ్. నుండి నిధులతో అంగన్‌వాడీ కేంద్రం భవనాలను నిర్మించేందుకు కృషిచేయడం జరుగుతున్నది.

ఇ) కేంద్రప్రభుత్వం ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. క్రింద 116 ముమ్మర భాగస్వామ్య ప్రణాళిక ప్రక్రియ (ఐ.పి.పి.ఇ.) బ్లాకులను కూడా ఎంపిక చేసి, 2015-16 నుండి ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. క్రింద గ్రామీణాభివృద్ధి శాఖతో కలిసి సంవత్సరానికి 2000 భవనాల చొప్పున 4 సంవత్సరాలలో పూర్తిచేసేలా 8000 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి మంజూరు ఇచ్చింది.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, "నేటి బాలలే రేపటి పౌరులు" అనే విధంగా మనమెంతో గొప్పగా చెప్పుకుంటున్నాము. వారి సంరక్షణ కోసమే అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగింది. కేంద్రప్రభుత్వ నిధులతో, రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించడం జరుగుతోంది.

ఉ 10.50

చాలావరకూ అంగన్‌వాడీ పాఠశాలలన్నీ కూడా అద్దె భవనాలలోనే నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 55వేల అంగన్‌వాడీ కేంద్రాలున్నాయని ఈరోజు మంత్రిగారి సమాధానంలో తెలిపారు. వీటిలో 12వేల కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. 5వేల భవనాలు నిర్మాణ పనులలో ఉన్నాయని వారు చెప్పడం జరిగింది. దీని ప్రకారం చూస్తే సొంత భవనాలు లేకుండా ఎక్కువ శాతం అద్దె భవనాలలోనే అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారని నేను అనుకుంటున్నాను. అయితే కరవు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో 5126 అంగన్‌వాడీ కేంద్రాలుంటే దాంట్లో 3452 కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడం వల్ల అద్దె భవనాలలో కొనసాగిస్తున్నారు. అద్దె భవనాలంటే అవి చాలా ఇరుకు ప్రదేశంలో ఉంటాయి. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసుగల పిల్లల పర్యవేక్షణ అక్కడ జరుగుతుంది. ఆ భవనాలనుండి పిల్లలు అకస్మాత్తుగా బయటికి వస్తే ఏ ప్రమాదాల బారిన పడతారో అనే భయంకరమైన పరిస్థితిలో ఉన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ నిధులు ఇప్పుడొస్తున్నాయి కాబట్టి మొదటి, రెండు, మూడు దశల క్రింద అన్ని భవనాలను కూడా పూర్తిచేయాల్సిందిగా నేను కోరుతున్నాను. అలాగే పర్యవేక్షణ అనేది చాలావరకు లోపించింది. ఈ అంగన్‌వాడీ కేంద్రాలంటే కేవలం చిన్నపిల్లల కోసమే కాదు గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల పర్యవేక్షణ కూడా దీనిలోనే ఉంటుంది కాబట్టి వారందరికీ భోజన వసతులు, ఇతరత్రా సదుపాయాలను సక్రమంగా అందించాల్సి ఉంది. కానీ ఆ విధంగా జరగడంలేదు. వారంలో ఒకసారి కూడా కోడిగ్రుడ్లను ఇవ్వడంలేదు. అలాగే ఏ.పి.ఓలు ఎక్కడ పనిచేస్తున్నారు? ఆరోజు ఎక్కడకు వెళ్తున్నారనే విషయం కూడా

సి.డి .పి.ఓలకు తెలియని పరిస్థితి ఉంది. ప్రాజెక్టు డైరెక్టర్ ఉన్నా పర్యవేక్షణ సక్రమంగా లేదు కాబట్టి వారిమీద చర్య తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: ఈ అంగన్‌వాడీ భవనాలను నిర్మించడానికి అనుమతులు పొందినా, వాటిని నిర్మించడానికి అనువైన స్థలాలు లేవని ఆగిపోతున్నాయి. నా ప్రతిపాదన ఏంటంటే చాలా పాఠశాలల్లో స్థలముంది. పాఠశాలకు అనుబంధంగా కూడా అంగన్‌వాడీ కేంద్రాలు ఉండడానికి అవకాశముంటుంది. నెల్లూరు రూరల్ మండలంలో ఆ విధమైన ప్రయత్నం చేయడం జరిగింది. అన్ని అంగన్‌వాడీ భవనాలు అక్కడ నిర్మించడానికి వీలుంది కాబట్టి నిర్మించారు. కాబట్టి పాఠశాల విద్యాశాఖతో సంప్రదించి, ఎక్కడ ఎక్కువగా స్థలముంటుందో అక్కడ అంగన్‌వాడీ కేంద్రాలను కడితే పిల్లలకు ఉపయోగకరంగా ఉండడమే కాకుండా స్థలానికి సంబంధించిన సమస్య కూడా చాలావరకు తగ్గుతుంది. కాబట్టి దానిని పరిశీలిస్తారా?

డాక్టర్ ఎం.గేయానంద్: సార్, అంగన్‌వాడీ పాఠశాలలు.......

మిస్టర్ ఛైర్మన్: సభ్యులు వేసిన ప్రశ్నకు మంత్రిగారు ఇంకా సమాధానం ఇవ్వలేదు. వారు సమాధానం ఇచ్చాక మీరు మాట్లాడడానికి అనుమతిస్తాను.

శ్రీమతి పీతల సుజాత: రాష్ట్ర వ్యాప్తంగా 55607 అంగన్‌వాడీ కేంద్రాలు, 257 ప్రాజెక్ట్స్ ఉన్నాయి. ప్రస్తుతం 21444 సొంత భవనాలున్న అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇక్కడ నేను విద్యాశాఖ మంత్రిగారికి కృతజ్ఞతలు చెప్తున్నాను. ఎందుకంటే వాళ్ళకి ఖాళీ అయిన 1155 పాఠశాల భవనాలను మనకు ఇవ్వడం జరిగింది. కాబట్టి ఆ 1155 భవనాలలోను అంగన్‌వాడీ కేంద్రాలను నడుపుతున్నాము. రాబోయే రోజులలో కూడా అలా పాఠశాలలు ఖాళీ అయిన భవనాల నుండి మేము కొన్నింటిని తీసుకుని అంగన్‌వాడీ కేంద్రాలను నడుపుతాము. 32957 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాలలో నడుస్తున్నాయి. అయితే ఈసారి మాతా శిశు సంక్షేమానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయించిన బడ్జెట్ చాలా తక్కువగా ఉంది. గతంలో గ్రాంట్లు 50:50 నిష్పత్తి ఉండేది. 60:40 నిష్పత్తిలో అన్నా ఇవ్వచ్చు. కానీ అలాకాకపోవడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం మీద ఎక్కువ భారం పడుతోంది.

అయితే కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖవారు Integrated Participatory Planning Exercise (IPPE) అనే ఒక ఇనీషియేటివ్ ప్రోగ్రామ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 116 మండలాలను ఎంపికచేసి, అందులోని 266 అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించాలని ప్రతిపాదించారు. తదనుగుణంగా నాబార్డు వారు Rural Infrastructure Development Fund - RIDF-XIV క్రింద 1177, RIDF-XVI క్రింద 731, RIDF-XIX క్రింద 364, RIDF-XX క్రింద 492 అంగన్‌వాడీ కేంద్ర భవనాలను మంజూరు చేశారు. ఈ భవనాల నిర్మాణాలన్నీ కూడా పురోగతిలో ఉన్నాయి. కాబట్టి రాబోయే రోజుల్లో మేము తప్పనిసరిగా వీలైనంత ఎక్కువగా అంగన్‌వాడీ భవనాలను సొంత భవనాలలోనే నడపడానికి

కృషి చేస్తున్నాము. అదేవిధంగా విద్యాశాఖ నుండి ఖాళీగా ఉన్న పాఠశాలలను కొన్నింటిని ఇప్పటికే తీసుకున్నాము. ఇకముందు కూడా వీలైనంతవరకు తీసుకుంటాము.

అదేవిధంగా గౌరవ సభ్యురాలు ఇందాక Supplementary Nutrition Programme (SNP) గురించి అడిగారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ అనేది చాలా ముఖ్యమైన అంశం. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తప్పనిసరిగా మంచి పౌష్టికాహారం ఇవ్వాలని ప్రాజెక్టు డైరెక్టర్స్ అందరికీ ఎప్పటికప్పుడు చెప్తూ పర్యవేక్షిస్తున్నాము. అలాగే ఏడు మాసాల నుంచి ఆరు సంవత్సరాల వయసుగల పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలలో ఉంటారు కాబట్టి వాళ్ళకి కూడా మంచి పౌష్టికాహారం ఇచ్చే విధంగా కృషి చేయాలని, ఎక్కడా కూడా అవకతవకలకు తావులేకుండా చేయాలని ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ప్రాజెక్టు డైరెక్టర్స్‌కు చెప్పడం జరుగుతోంది.

ప్రస్తుతం గర్భిణీ స్త్రీలు, బాలింతలకు 'అన్న అమృత హస్తం' పథకం ద్వారా పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతోంది. వారికి ఆరు రోజుల వరకు గ్రుడ్లు ఇస్తున్నాము. ఈ పథకంద్వారా ఏడు మాసాల నుంచి మూడు సంవత్సరాల వయసుగల పిల్లలకు వారంలో రెండు సార్లు, మూడు సంవత్సరాల పైబడి ఆరు సంవత్సరాల వయసుగల పిల్లలకు వారంలో నాలుగుసార్లు గ్రుడ్లు అందచేయడం జరుగుతోంది. కొన్ని సార్లు Take Home Ration కూడా ఇస్తున్నాము. 'బాలామృతం' పథకం తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ఇబ్బందులవల్ల ఆగిపోతున్నా, Take Home Ration ద్వారా మూడు కేజీల బియ్యం, లీటరు పాలు, కేజీ నూనె, 20 గ్రుడ్లు ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి పోషకవిలువలకు ఎక్కడా లోటు లేకుండా మనం కృషి చేయడం జరుగుతోంది. ఎక్కడైనా సమస్యలుండి సరిగా ఆహారాన్ని అందించకపోయినా, అవినీతి కార్యక్రమాలు జరిగినా, కేంద్రాలు సరిగా పనిచేయకపోయినా మా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి చర్య తీసుకుంటాము. రాబోయే రోజుల్లో మాతా శిశు మరణాలను ఇంకా తగ్గించడానికి మంచి ఆహారం అందచేసి ఆరోగ్యవంతమైన తల్లీబిడ్డలను తయారుచేసే విధంగా ప్రభుత్వ పరంగా కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత ఎక్కువ నిధులువస్తే అంత ఎక్కువగా అంగన్‌వాడీ భవనాలు కట్టుకోవడానికి వీలవుతుంది. అలాగే ఇటీవల కొంతమంది దాతలు గ్రామాలను దత్తత తీసుకుంటున్నారు కాబట్టి వారి ద్వారా కూడా గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలను నిర్మించే ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: మంత్రిగారి సమాధానంలో ఏం అంశమూ విడిచిపెట్టలేదు. ప్రశ్న భవనాలకు సంబంధించినది. కానీ ఒక్క విషయంలో మాత్రం మంత్రిగారు చాలా పర్‌ఫెక్ట్‌గా సమాధానం చెప్పారు. ఆ మంత్రిగారు భవనాలను ఖాళీ చేస్తుంటారు, తాను ఆక్రమించుకుంటాననే విషయం మాత్రం చాలా పర్‌ఫెక్ట్‌గా చెప్పారు. అవి తప్ప రెండోది మాత్రం కనబడడంలేదు. మీకు ఇవ్వడానికి ప్రతి సంవత్సరం మా పాఠశాలలు ఖాళీ అవుతూనే ఉంటాయని ఆయన కూడా సిద్ధంగానే ఉన్నారు. మీరు చెప్పిన సమాధానాన్ని నిశితంగా పరిశీలిస్తే, గతంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఉద్యమం చేస్తే జీతాలు పెంచడానికి ఒప్పుకున్నారు.

ఉ. 11.00 & 11.10

కేంద్రప్రభుత్వ వాటా 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వ వాటా 10 శాతం ఉంటేనే చేస్తామని మీరు ఎక్కడా కండిషన్ పెట్టలేదు. కానీ ప్రస్తుతం నీతి ఆయోగ్ వచ్చింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మీద 40 శాతం భారం పడుతుంది కాబట్టి 40శాతం ప్రకారం ఇవ్వాలా వద్దా అనేది ఆలోచిస్తున్నాము అనేది తప్పు. మీరు ఇస్తామన్నారు, ఎంత ప్రాపోర్షన్ అయినా సరే ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందా లేదా అనేది చెప్పండి. బిల్డింగుల గురించి, కోడిగ్రుడ్ల గురించి తరువాత ప్రశ్నలలో చెబుదురు గాని. ప్రస్తుతం ప్రశ్న అంగన్‌వాడీలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం 90-10 అయినా, 60-40 అయినా మీరు వారికి ఇవ్వబోతున్నారా లేదా ? అంగన్ వాడీ వర్కర్లు నిరసనలు తెలుపుతున్నారు.

శ్రీ పి.జె చంద్రశేఖర రావు : అధ్యక్షా, అంగన్‌వాడీలకు సంబంధించి ప్రభుత్వం, మేము పూర్తిగా బాధ్యులమని చెప్పి రోడ్ల మీద ఆందోళనలు చేస్తున్నారు. అదే అంశం గురించి సభలో చర్చించుకుంటూ మమ్మల్ని ప్రశ్నించవద్దు అంటే కష్టం అవుతుంది. నేను మనవి చేసేదేమంటే ఈ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల తరువాత ఈ సంవత్సర కాలంలో పలు దఫాలుగా అనేక నిరసనలు, ఆందోళనలు జరిగిన నేపథ్యంలో ఒక సబ్ కమిటీని నియమించి, మంత్రిగారు కూడా ఆ సబ్ కమిటీలో మెంబర్‌గా ఉండి, రూ.7,100 జీతం ఇచ్చేలా సెప్టెంబరు 1వ తేదీనుండి అమలు చేస్తామని మన ఆర్థికశాఖా మంత్రిగారు ప్రెస్ రిలీజ్ చేసిన తరువాత నిన్న హఠాత్తుగా అందరికీ ఆందోళన కలిగించే విధంగా 90-10, 60-40 పెట్టి చేసిన వాగ్దానానికి, ఇచ్చిన కమిట్‌మెంట్‌కు వెనక్కి పోయేటటువంటి సంకేతాలు ఇస్తున్నారు, ఇది సరైనది కాదు. గౌరవ మంత్రిగారు కూడా ఆ కమిటీలో ఉన్నారు కాబట్టి దానికి వెనక్కి పోవడం లేదు, మేము ఇస్తున్నాము అని ప్రకటించాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, డెవల్యూషన్ ఆఫ్ ఫండ్స్‌లో కేంద్ర ప్రభుత్వము 30 నుండి 40 శాతం డైరెక్ట్‌గా రిజాల్వ్ చేసింది. అంటే 10 శాతం మనకు వచ్చింది. దానికి కాంపన్‌సేటర్‌గా వెల్ఫేర్ స్కీమ్స్‌లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కాంపన్‌సేషన్ తగ్గింది. అటువంటివి మొత్తం 18 పథకాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం తక్కువ ఇస్తుంది కాబట్టి మేము సప్లిమెంట్ చేయలేమని ఆర్గ్యుమెంట్ సరైనది కాదు. మీకు 10 శాతం వస్తోంది, దానిలో నుండి మీరు సప్లిమెంట్ చేయండి, పథకాలు అమలు చేయండి. ఇదొక్కటే కాదు, ఇటువంటివి ఇంకా 17 స్కీమ్‌లు ఉన్నాయి. That can't be a valid reason. అలా చేయకపోతే స్కీమ్స్ అన్నీ స్పాయిల్ అయిపోతాయి.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అడిగినట్లుగా న్యూట్రిషన్ గురించి, మానిటరింగ్ గురించి వివరంగా చెప్పడం జరిగింది. నేను చెప్పింది జీతాల విషయం కాదు, మొత్తం అంశం గురించి చెప్పాను. మనకు బడ్జెట్‌లో కేంద్రప్రభుత్వం చాలా తగ్గించింది. 50:50 అని, 60:40 అని చేశారని చెప్పాను తప్ప అలా తగ్గించారు కాబట్టి మేము తగ్గిస్తామనే అంశాన్ని నేను ఎక్కడా ప్రస్తావించలేదు. కేంద్రప్రభుత్వం అలా చేసినప్పటికీ కూడా రాష్ట్ర బడ్జెట్ మీద భారం పడుతున్నప్పటికీ కూడా చిత్తశుద్ధితో

చేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకు వెళుతున్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా జీతాల విషయం అడిగారు, అది అసలు ప్రశ్నకాదు, అయినా కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనే అంశాన్ని గుర్తించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR.CHAIRMAN: Minister for Women Empowerment & Child Welfare, you have a short meeting with the Members and take their views. There is a need to streamline the department. అంగన్‌వాడీస్ గురించి చాలా మంది చెబుతున్నారు, మీరు సభ్యులతో ఒక సమావేశం నిర్వహించి ఈ సిస్టమ్‌ని స్ట్రీమ్‌లైన్ చేయండి.

## ప్రాథమిక పాఠశాలల విలీనము

ప్రశ్న నెం. 8622(5)

డా. ఎం.వి.వి.ఎస్ మూర్తి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) బడి మానేసే వారి సంఖ్య అసాధారణంగా ఉన్న కారణంగా అనేక ప్రాథమిక పాఠశాలలను మూసివేయడం కాని, లేదా సమీపంలోని పాఠశాలల్లో విలీనం చేయడం గాని జరుగుతున్నదా;

ఆ) అయితే, జిల్లావారీగా ఆ వివరాలను తెలపండి;

ఇ) సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) :

అ) లేదండీ. 32,346 పాఠశాలలకు గాను 1436 పాఠశాలలను మాత్రమే ఏకీకృతం చేయడం జరిగింది.

ఆ) ఏకీకృతం చేసిన 1436 పాఠశాలల వివరాలను క్రింద తెలపడమయింది.

| **జిల్లా పేరు** | | | **విలీనం చేసిన పాఠశాలల సంఖ్య** |
|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం | – | 153 |
| 2. | విజయనగరం | – | 116 |
| 3. | విశాఖపట్నం | – | 149 |
| 4. | తూర్పుగోదావరి | – | 106 |
| 5. | పశ్చిమ గోదావరి | – | 63 |
| 6. | కృష్ణా | – | 19 |
| 7. | గుంటూరు | – | 109 |
| 8. | ప్రకాశం | – | 229 |
| 9. | నెల్లూరు | – | 80 |

| | | | |
|---|---|---|---|
| 10. | చిత్తూరు | – | 222 |
| 11. | కడప | – | 87 |
| 12. | అనంతపురము | – | 61 |
| 13. | కర్నూలు | – | 42 |
| | **మొత్తం** | **–** | **1436** |

ఇ) ప్రాథమిక విద్య పటిష్టత కోసం చర్యలను చేపట్టడమయింది.

డా. ఎం.వి.వి.ఎస్ మూర్తి (స్థానిక సంస్థలు, విశాఖపట్నం)ః అధ్యక్షా, education is to be universalized and everybody has to be educated. ప్రతీఒక్కరికీ చదువు కావాలి. ఏ దేశమైనా ముందుకు వెళ్లాలంటే చదువు ముఖ్యం. ఇటువంటి పరిస్థితులలో మనం ముందుకు వెళుతున్నామా వెనక్కి వెళుతున్నామా? రాష్ట్రవ్యాప్తంగా 1436 పాఠశాలలను మూసివేశారు, ఈ పాఠశాలలు ఎక్కువగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ కాలనీస్ ఉన్నచోట మూసేస్తున్నారు. వారు కార్పోరేట్ స్కూల్స్‌కి వెళ్లి చదువుకోలేరు. ఎస్సీలలో 40 శాతం, ఎస్టీలలో 60 శాతం డ్రాపవుట్స్ ఉంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో అందరికీ చదువు కావాలి, విజ్ఞానవంతమైన సమాజాన్ని తయారు చేస్తామని మంత్రిగారు ఒకవైపు చెబుతున్నారు, నాలెడ్జ్ కమీషన్ వేస్తారు, కానీ పాఠశాలలు మూసివేస్తే ఎలా? డ్రాపౌట్ అవుతున్న పిల్లలను తీసుకువచ్చి చదివించాలే తప్ప, పాఠశాలలను మూసుకుంటూ వెళితే కొన్ని రోజులకు పేదవారికి చదువనేదే రాదేమో అన్న అనుమానం ఉంది. ప్రస్తుతం మిగిలిన రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే ఈ డ్రాపౌట్స్ ఎక్కువగా ఉంటున్నాయి. కాబట్టి మన రాష్ట్రంలోనే ప్రైవేటీకరణ ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో ఇబ్బందులు వస్తాయి. కాబట్టి మూసివేసిన పాఠశాలలను తిరిగి ప్రారంభించాలి. అవసరమైతే కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలి. అందుకోసం తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం)ః అధ్యక్షా, గత సమావేశంలో అంగన్‌వాడీలకు జీతాలు రాలేదని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే వారి జీతాలు రిలీజ్ చేశారు, మంత్రిగారికి ధన్యవాదాలు.

శ్రీ బొడ్డు నాగేశ్వర రావు : అధ్యక్షా, గుంటూరు జిల్లాలోని అంగన్‌వాడీలకు జీతాలు ఇంకా అందలేదు, పెండింగ్‌లోనే ఉన్నాయి. కొన్ని జిల్లాలలో మాత్రమే వచ్చాయి, రాష్ట్రం మొత్తం రాలేదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ప్రాథమిక విద్య మీద సుదీర్ఘ చర్చ జరగాలి. మంచి బడి లేకుండా ఏదో ఒక బడి పెట్టాము అంటే ఈ రోజు తల్లిదండ్రులు తమ పిల్లల్ని పాఠశాలలకు పంపే పరిస్థితి లేదు. అభ్యుదయ పాఠశాలలని కొన్నింటిని పెట్టారు. మంచి పాఠశాలలుగా 4వేల పాఠశాలలను పెట్టదలచుకున్నారు కదా, ఈ పాఠశాలలను పెట్టడం ద్వారా మేము అన్ని అవకాశాలు కల్పిస్తున్నాము. ఏ పిల్లలయినా సరే ఈ పాఠశాలలకు వచ్చి చదువుకోండి అనే పద్ధతిలో మీరు ఏం చేస్తున్నారో చెబితే,

మేము తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది. మీరు ఇచ్చిన ఈ లిస్ట్‌లో ఒక జిల్లాలో 19 పాఠశాలలు మూసేశారు, మరొక జిల్లాలో 229 పాఠశాలలు మూసేశామని చెబుతున్నారు. పాఠశాలలు ఎక్కువగా మూసేసిన ప్రకాశం, చిత్తూరు జిల్లాలు నా నియోజకవర్గంలోనే ఉన్నాయి. ప్రకాశం జిల్లా డి.ఇ.ఓ అయితే ఎన్ని పాఠశాలలు మూసేస్తే అంత గొప్ప అనుకుంటున్నారేమో, ఎక్కువ పాఠశాలలను ఆ జిల్లాలోనే మూసివేయడం జరిగింది. కృష్ణా జిల్లాలో 19 పాఠశాలలు మాత్రమే మూసేశారు. పాఠశాలలు మూసేయడానికి మీరు పరిగణనలోకి తీసుకున్న అంశాలు ఏమిటి? చిత్తూరు జిల్లాలో రూల్స్‌తో సంబంధం లేకుండా, ఎటువంటి ఆర్డర్స్ ఇవ్వకుండా 10 పాఠశాలలను ఏకపక్షంగా అక్కడ ఉన్నవాళ్లు మూసేశారు. 10 పాఠశాలలను కలిపి ఒకే పాఠశాలగా మార్చేశారు. గత సమావేశాల కాలంలో విద్యాశాఖా మంత్రిగారి తరఫున పల్లె రఘునాథరెడ్డిగారు మాట్లాడుతూ సదరు సమస్యను 10 రోజులలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. అదే విధంగా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ జీతాలు కూడా 10 రోజులలో ఇస్తామని చెప్పారు, మళ్లీ సమావేశాలు జరుగుతున్నాయి కానీ వారి జీతాలు రాలేదు. ఈ జీతాలు రాకపోవడం వలనే అక్కడ టీచర్స్ ఉండడం లేదు, ఫలితంగా పిల్లలు ఉండడం లేదు, స్కూల్స్ మూసివేయాల్సిన పరిస్థితి వస్తోంది. ముఖ్యంగా అభ్యుదయ పాఠశాలలకు ఏం చేయదలచుకున్నారో చెబితే మేము కూడా ప్రభుత్వం వెంట ఉంటాము.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, ఈ సమస్యకు పరిష్కారంగా నా సూచన ఏమంటే.. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంగ్లీషు మీడియం స్కూళ్లకు పంపాలని భావిస్తున్నారు. కాబట్టి ప్రీ ప్రైమరీ విద్యను అందించాలి. మనం 5 సంవత్సరాలు దాటిన పిల్లలను 1వ తరగతిలో చేర్చుకుంటున్నాము. 3 సంవత్సరాలు దాటిన పిల్లలను చేర్చుకునే విధంగా ఉంటే మన పాఠశాలలు మెరుగుపడతాయి. అలా చేయకపోతే పాఠశాలలు రోజురోజుకీ తగ్గిపోతాయి. కాబట్టి మీద్వారా నా విజ్ఞప్తి ఏమంటే.. ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రైమరీ పాఠశాలలకు అనుబంధంగా పెడుతూ 3 సంవత్సరాల వయసు గల పిల్లలను చేర్చుకునే విధంగా నిబంధనలను మార్చి కొత్త విధానానికి శ్రీకారం చుట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ముందుగా చాలా ప్రధానమైన, సమాజ హితవుకోరే ప్రశ్నను వేసినందుకు మూర్తిగారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే ఈ అంశం పిల్లల చదువుకు సంబంధించినది. డ్రాపౌట్స్‌ని ఆధారంగా చేసుకుని ఈ నిర్ణయం తీసుకోవద్దనేది చాలా మంచిది. చాలా ప్రాంతాలలో ప్రైవేటు స్కూల్స్ ఒత్తిడి వలన ప్రభుత్వ పాఠశాలలు మూసేస్తున్నారనే విమర్శ వస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు మూసేస్తే ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందనే ఉద్దేశ్యంతో వారిపై ఒత్తిళ్లు ఉన్నాయని భావిస్తున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అనేది ఏ రేషియోలో మీరు పరిగణనలోకి తీసుకుని ఈ పాఠశాలలను మూసి వేయడం జరుగుతోంది? మూర్తి గారు చెప్పినట్లు ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఉండే ప్రాంతాలలో ఈ పాఠశాలలు మూసివేయడం జరుగుతోంది. ఈ ఒరవడి ఇలాగే కొనసాగితే ఈ సంవత్సరం 1436 పాఠశాలలు మూసేశారు, వచ్చే సంవత్సరానికి ఆ సంఖ్య మరో 1000కి పెరుగుతుంది. ఈ విధంగా కొంత కాలం

గడిచేసరికి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలన్నీ కూడా మూతపడే అవకాశం ఉంది. దీనికి శాశ్వత పరిష్కారం చూడండి కాని, మూసివేయడం మాత్రం సమస్యకు పరిష్కారం కాదు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, క్రింది స్థాయిలో మండల విద్యాశాఖాధికారులు అత్యధికంగా ఇన్‌ఛార్జ్‌లుగా ఉన్న కారణం చేత ఆనాడు మెర్జింగ్ స్కూల్స్, క్లోజింగ్ పేట్రన్‌లో గాని నిబంధనలకు విరుద్ధంగా కొన్ని స్కూల్స్ మూసివేయబడ్డాయి. మెర్జ్‌చేసిన పాఠశాలలకు తల్లిదండ్రులు తమ పిల్లలను పంపడం లేదు. వాటిని తిరిగి పునఃప్రారంభించాల్సిందిగా కమిషనర్ గారికి, విద్యాశాఖా మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వాటిని గురించి కూడా సమాధానం ఇవ్వాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా చిత్తూరు జిల్లా శ్రీరంగపల్లిలో అనధికారికంగా కాంప్లెక్స్‌లో పాఠశాల ఉన్న విషయాన్ని కూడా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన ప్రశ్న. సభలో ఉన్న గౌరవ సభ్యులందరూ కూడా వాస్తవ పరిస్థితులపై అవగాహన ఉన్నవాళ్లే. అయినప్పటికీ ప్రత్యేకించి ఈ రేషనలైజేషన్ ఎందుకు, ఏ పరిస్థితుల్లో చేయవలసివచ్చిందో వివరించవలసిన అవసరం ఉంది. కారణాలు ఏవైనప్పటికీ, గత కొన్ని దశాబ్దాలుగా విద్యావ్యవస్థ లోపభూయిష్టంగా ఉండడం, కొన్ని స్కూల్స్‌లో వసతులు లేకపోవడం, కొన్ని చోట్ల విద్యార్థులుంటే టీచర్స్ లేకపోవడం, కొన్ని చోట్ల ఐదుగురు స్టూడెంట్స్ ఉంటే ఇద్దరు టీచర్స్ ఉండడం ఇటువంటి పరిస్థితి ప్రతి జిల్లాలోనూ ఉన్నది. ఇదంతా ఒక imbalanceగా ఉన్న విషయం అందరూ అంగీకరించాలి. దీన్ని అధ్యయనం చేసి, పెద్దలతో మాట్లాడినప్పుడు, అందరూ రేషనలైజేషన్ చేస్తే బాగుంటుందన్నారు. చేసిన తరువాత ఏ విధంగా బలోపేతం చేసేదీ చెప్పమన్నారు, చెబుతాము. సభ్యులు మంచి సూచనలు చేశారు. అయితే, మూర్తి గారు మాట్లాడుతూ నిజం కాని కొన్ని అంశాలు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఎస్సీ,ఎస్టీ స్కూల్స్‌ని మూసివేయడం జరగలేదు. మీ దగ్గర అలాంటి సమాచారం ఉంటే తెలియచేయండి. వెంటనే తప్పకుండా ఆ స్కూల్స్‌ను తెరిచే ఏర్పాటు చేస్తాము. ఎందుకంటే జీ.ఓలో చాలా స్పష్టంగా చెప్పారు. మామూలుగా అయితే 12,919 స్కూల్స్ మెర్జింగ్‌కు గైడ్‌లైన్స్ ప్రకారం రావాలి. వాటిల్లో ఎస్సీ, ఎస్టీ ప్రాంతాలలో ఉన్నవి, రైల్వే క్రాసింగ్ ఉన్నవి, 1కిలోమీటర్ కంటే దూరంగా ఉన్నవి ఇటువంటి మినహాయింపు ఇస్తే 4,000 లెక్కలోకి వచ్చాయి, వాటిల్లో మరలా కొంత సమయం ఇవ్వాలనే ఉద్దేశంతో కేవలం 1436 పాఠశాలలను మెర్జ్ చేయడం జరిగింది. అయితే ఎస్సీ, ఎస్టీ కాలనీలో ఎక్కడా కూడా స్కూల్స్‌ను మూసివేయడం జరగలేదు. ఒక వేళ అలా జరిగినట్లు గౌరవ సభ్యుల దృష్టికి వచ్చినట్లయితే ప్రభుత్వానికి తెలియచేసినట్లయితే, తప్పకుండా చర్యలు తీసుకుంటాము. అలాగే పిల్లల సంఖ్య ముప్పైకి తక్కువ ఉన్నా, ఒక కిలోమీటర్ దూరం ఇటువంటివాటికి కొన్ని గైడ్‌లైన్స్ పెట్టి, వాటి ప్రకారం చర్య తీసుకుంటాము. మెర్జ్ చేసిన స్కూల్స్ విషయంలో మినిమం ఐదుగురు టీచర్లు ఉండేటట్లు, దానితో పాటు మౌలిక వసతులు, కావలసిన క్లాస్‌రూమ్స్ వంటివి ఏర్పాటు చేసేందుకు కూడా బడ్జెట్ రెడీ చేశాము. పాఠశాలల్ని ఆదర్శవంతంగా నిర్వహించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం. ఈ సభలో ఉన్న గౌరవ సభ్యులు సూచనలు ఇవ్వండి. అవసరమైతే ఒక సమావేశం పెట్టుకుందాం. మీ

అందరి సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను గతంలో ఉన్న పేరు కంటే మంచి పేరు తేవడానికి, విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసి, గౌరవ సభ్యులందరి అభిప్రాయాలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో రూల్స్ పాటించకుండా 10 పాఠశాలలు మూసివేశారు. డి.ఇ.ఓ తో మాట్లాడాము. వినడం లేదు. మీరు చెబుతున్న రూల్స్, రెగ్యులేషన్స్ అక్కడ పాటించడం లేదు.

డా. ఎం. వి.వి.ఎస్. మూర్తి : అధ్యక్షా, అమలాపురం తాలుకాలో పుల్లేటికుర్రు అనే గ్రామం ఉంది. అక్కడ ఎస్సీ కాలనీలో 1946వ సంవత్సరంలో ఒక స్కూల్ పెట్టారు. దాన్ని మూసివేస్తే, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లారా? అటువంటి పురాతనమైన పాఠశాలను ఎందుకు మూసివేశారు? అందులో పిల్లలు 29 మంది మాత్రమే ఉన్నారు, 30 మంది లేరని ఆ పాఠశాల మూసేశారు. నేను వాస్తవాలే మాట్లాడుతున్నాను. రెండవ అంశం డ్రాపౌట్స్‌ను ఎలా తగ్గిస్తారు? 60శాతం డ్రాపౌట్స్ ఉన్న ఎస్సీలను ఏవిధంగా స్కూల్స్‌కి తీసుకువెళతారు?

**ఉ.11.20**

ఆదర్శవంతమైన పాఠశాలలను ఊరి నుంచి రెండు మూడు మైళ్ల దూరం పెడితే, నాలుగైదేళ్లలోపు పిల్లలు ఆ పాఠశాలలకు నడిచి వెళ్లలేరు. వారు నివసించే ప్రాంతానికి అందుబాటులో పాఠశాలలు ఉండాలి. అందువల్ల ఆ పాఠశాలలను మూసివేయడమనేది సమంజసం కాదు. ఇరవైమంది పిల్లలు ఉన్నా, పది మంది పిల్లలు ఉన్నా ఒక ఉపాధ్యాయుడిని అయినా నియమించి పిల్లలను చదివించే విధానం వస్తేనే అందరూ చదువుకుంటారు తప్ప, ఈ విధానం మంచిది కాదని తమరిద్వారా నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, అమలాపురంలో ఎస్సీ కాలనీలో ఉండే పాఠశాల గురించి నేను వెరిఫై చేస్తాను. దీని గురించి ప్రభుత్వం నూరుశాతం స్పష్టం చేసింది. ఎక్కడైనా ఓవర్‌సైట్‌లో జరిగిఉంటే వెంటనే దానిని ....

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి : అధ్యక్షా, మంత్రిగారు అవాస్తవాలు మాట్లాడారన్నారు, అది కరెక్ట్ కాదు కదా?

శ్రీ గంటా శ్రీనివాసరావు : అవాస్తవాలు కాదు, ప్రభుత్వం ఇచ్చిన జీఓలో ఎస్సీ, ఎస్టీ కాలనీలో మినహాయింపు ఇవ్వాలని స్పష్టంగా చెప్పాము. ఎక్కడైనా జరిగి ఉంటే వెంటనే దానిని పరిశీలించి పిలిపిస్తాము. తరువాత నిన్న క్యాబినెట్ మీటింగులో పాఠశాలలకు సంబంధించి చర్చ జరిగినప్పుడు, పేద పిల్లలకు రవాణాకు అనుకూలంగా పాఠశాలలు పెడితే బాగుంటుందని ఆలోచిస్తున్నాము. దానిని తప్పకుండా కన్సిడర్ చేసి అమలు చేయడం కోసం మేము ప్రయత్నం చేస్తున్నాము. అలాగే సభ్యులు శ్రీ విటపు బాల సుబ్రమణ్యం గారు చెప్పిన చిత్తూరు జిల్లా పాఠశాలల గురించి నేను మళ్లీ ఒకసారి మాట్లాడి చెబుతాను.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు : అధ్యక్షా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ రెండూ కూడా సమన్వయంతో అంగన్ వాడీ కేంద్రాల్లో ఉచిత విద్యను పెంచితే మన ప్రభుత్వ పాఠశాలలు మనుగడ సాగిస్తాయి. కాబట్టి దానిని మంత్రిగారు పరిశీలించాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, చితూర్తు జిల్లాలో 24 పాఠశాలలు, ప్రకాశం జిల్లాలో 32 పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, సభ్యుల దగ్గర చాలా విలువైన సూచనలు ఉన్నాయి. వారు మంచి అనుభవం గలవారు. ఈ విషయాలపై ఈ సమావేశం మధ్యలో కూడా వారి సూచనలు తీసుకుంటాము.

డా. ఏ.ఎస్. రామకృష్ణ (ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు): అధ్యక్షా, 2009 వ సంవత్సరంలో నిర్బంద విద్యా హక్కు చట్టం వచ్చింది. ఇది 2010వ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. కానీ, ఇప్పటికే నాలుగు సంవత్సరాలు గడిచినా కూడా, ఎక్కడా ఇది అమలు జరుగుతున్నట్లు కనపడడం లేదు. సభ్యులు డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి గారు చెప్పినట్లుగా డ్రాపౌట్స్ అవుతున్న పిల్లల సమస్యని ఎలా పరిష్కరిస్తారని అడిగారు. అయితే, 2010వ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చిన నిర్బంద విద్యా హక్కు చట్టాన్ని మనం పకడ్బందీగా అమలు జరిపినట్లైతే అదే పరిష్కారం అవుతుంది. కానీ, అది అమలు జరగడం లేదు.

## కేంద్ర గిరిజన విశ్వ విద్యాలయాల ఏర్పాటు

ప్రశ్న నెం. 8693 (6)
సర్వశ్రీ ఎం.వి.ఎస్.శర్మ, బొడ్డు నాగేశ్వరరావు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 93 వ విభాగం క్రింద మరియు ఆ చట్టానికి గల 13వ అనుసూచిలో నిబంధించినట్లుగా ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని మరియు ఒక గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి వీలు ఉన్నదా ;

ఆ) అయితే, ప్రతిపాదించిన ఈ రెండు విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం ఏ పరిస్థితిలో ఉన్నాయి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మరియు ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) అవునండీ.

ఆ) (i) కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయడానికి అనంతపురం జిల్లా, బి.కె.సముద్రం మండలం, జంతలూరు గ్రామం వద్ద 491.23 ఎకరాల విస్తీర్ణం మేరకు ఒక స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది.

(ii) గిరిజన విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, రెల్లి గ్రామం వద్ద 526.24 ఎకరాల విస్తీర్ణం మేరకు ఒక స్థలాన్ని గుర్తించడమయింది. నూతన కేంద్రీయ మరియు గిరిజన విశ్వవిద్యాలయాలలో తరగతులను ప్రారంభించడానికి కేంద్రప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నుండి అనుమతులు అందవలసి ఉంది. తదుపరి విద్యాసంవత్సరం నుండి తరగతులను ప్రారంభించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము.

SRI M.V.S. SARMA : In the XIII schedule, it was clearly mentioned that the Government of India shall take steps to establish institutions of National importance in the XII and XIII plan periods in the successor State of Andhra Pradesh. This would include one IIT, one NIT, one IIM, one IASCR, one Central University, one Agricultural University and one IIIT. ఈ షెడ్యూల్ చట్టంలో భాగం. కానీ 12 వ పంచవర్ష ప్రణాళిక అయిపోయింది. దానిలో ఇన్‌క్లూడ్ అయినవేవి? 13 వ పంచవర్ష ప్రణాళికలో ఇన్‌క్లూడ్ అయినవేవి? వీటి రోడ్‌మ్యాప్ ఏది? ఎప్పటికి ఇవి పూర్తవుతాయి? ఎప్పటికి వస్తాయనేది స్పష్టత లేకపోతే విశ్వవిద్యాలయాలు వస్తాయి అనుకోవడం తప్పు, నేను 2008వ సంవత్సరంలో ఎం.ఎల్.సి. అయిన దగ్గర నుంచి కేంద్రీయ విశ్వవిద్యాలయం వస్తుందనే చెబుతున్నారు. అప్పుడు కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా ఉన్న శ్రీమతి పురంధేశ్వరి గారు కూడా హార్ట్ ఆఫ్ స్టేట్‌గా ఉండే కేంద్రీయ విశ్వవిద్యాలయం వస్తుందని అన్నారు. అయితే మాకు స్టేట్ హార్ట్ తప్ప, విశ్వవిద్యాలయం ఎక్కడా కనపడడం లేదు. అందుకే దీనికేమైనా స్పెసిఫిక్ రోడ్ మ్యాప్ ఉందా? కేంద్ర ప్రభుత్వ కమిట్‌మెంట్ దీనిలో ఎంత ఉందనేది మాకు వివరంగా చెప్పవలసిందిగా నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌కి మొత్తం 7 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు కేటాయించబడ్డాయి. మొత్తం 7 కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు గాను, 5 విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్లు ప్రారంభించి, శాశ్వత భవనాల నిర్మాణం కోసం పని ప్రారంభించడం జరిగింది. ఐ.ఐ.ఎం-విశాఖపట్టణంలో ఈ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. శాశ్వత భవనాల నిర్మాణం కోసం, స్థలాన్ని అప్పగించి అక్కడ పని ప్రారంభించాము. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెంలో ఎన్.ఐ.టి ఏర్పాటు చేశామన్న విషయం మీ అందరికీ కూడా తెలుసు. సాధారణంగా 60 నుంచి 120 వరకు సీట్లు ఇస్తారు. అటువంటిది మన రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా తొలిసారిగా, మొదటి సంవత్సరంలోనే 480 సీట్లు తీసుకోవడం, 60 సూపర్ న్యూమరరీ సీట్లు కూడా తీసుకోవడం ద్వారా మొత్తం 540 సీట్లతో తాడేపల్లిగూడెంలో మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఆవిధంగా అది ప్రోగ్రెస్‌లో ఉంది.

మూడోది, ఐ.ఐ.టి, నాలుగవది, ఐ.ఐ.ఎస్.ఇ.ఆర్. ఈ రెండు విశ్వవిద్యాలయాల్లో కూడా ఈ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. వాటికి సంబంధించి ప్రహరీగోడలు కట్టి, ల్యాండ్ లెవలింగ్ పని చేయడం జరుగుతోంది. ఐదోది ఐ.ఐ.ఐ.టి. (ట్రిపుల్ ఐ.టి) కి సంబంధించి కూడా కర్నూలు జిల్లాలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. మొత్తం 7 కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు గాను, 5 విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఇంకా కేంద్రీయ విశ్వవిద్యాలయం, గిరిజన విశ్వవిద్యాలయం అనే రెండు విశ్వవిద్యాలయాలు మిగిలి ఉన్నాయి. కేంద్రీయ విశ్వవిద్యాలయం అనంతపురం జిల్లాలో, గిరిజన విశ్వవిద్యాలయం విజయనగరం జిల్లాలో పెట్టాలని నిర్ణయం తీసుకోవడం, దానిని కేంద్రం నుంచి వచ్చిన సైట్ సెలక్షన్ కమిటీ సందర్శించడం జరిగింది. వారికి రెండు మూడు స్థలాలు చూపించిన తరువాత, వాళ్లు ఫైనల్‌గా అన్ని పరిశీలించుకుని అనంతపురం మరియు విజయనగరం జిల్లాలలోని స్థలాలను అప్రూవ్ చేశారు. దానిని కమిటీకి వాళ్లు పంపించారు. కలెక్టరు గారు కూడా దానికి సంబంధించిన అలియనేషన్ ప్రపోజల్స్‌ను సి.సి.ఎల్.ఏ.కు పంపించిన తరువాత, ఆ భూమిని హ్యాండోవర్ చేస్తామన్నాం. దీనికి సంబంధించి కేంద్రప్రభుత్వంలో కేబినెట్ అప్రూవల్ చేయవలసి ఉంది. ఈ మధ్యనే నేను ఢిల్లీకి వెళ్లి, కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రిగారిని కలిసి, వచ్చే విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు తీసుకునేందుకు మాకు అవకాశం కల్పించాలని, దీనికి క్యాబినెట్ అప్రూవ్ చేయాలని వారిని కోరడం జరిగింది. వారు కూడా ఈ రెండు విశ్వవిద్యాలయాలకు సంబంధించి ఒక క్యాబినెట్ నోట్‌ను సర్క్యులేట్ చేసి ఉంచారు. దాని గురించి కేంద్రమంత్రి శ్రీ వెంకయ్యానాయుడు గారితో మాట్లాడి, వచ్చే క్యాబినెట్ మీటింగులో పెట్టి దానిని అప్రూవ్ చేయాలని, అప్పుడు వీటిలో కూడా అడ్మిషన్లు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని వారికి తెలియజేశాను. ఒక్కొక్క విశ్వవిద్యాలయానికి గాను, ఐఐటికి రూ.900 కోట్లు, ఐ.ఐ.ఎస్.ఇ.ఆర్.కి రూ.850 కోట్లు, ఐ.ఐ.ఐ.టి రూ.500కోట్లు, ఎన్.ఐ.టి రూ.750 కోట్లు ఈ విధంగా ఒక్కొక్క విశ్వవిద్యాలయానికి ఒక్కొక్క బడ్జెటు అనేది కేటాయిస్తామన్నారు. అన్నింటికి కూడా రన్నింగ్ అకౌంట్ ఒకటి పెట్టారు. అవి ప్రారంభమయిన తరువాత ఖచ్చితంగా ఇస్తారు. మనం మెచ్చుకోదగింది ఏంటంటే, ఒక కొత్త రాష్ట్రంలో, ఒకేసారి, 5 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ప్రారంభమవడం ఇది ఆల్ టైం రికార్డు. మన రాష్ట్రంతో పాటు మొత్తం భారతదేశంలో 4 చోట్ల ఐ.ఐ.టి. విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. కేవలం రెండు రాష్ట్రాలలో మాత్రమే కొత్త అడ్మిషన్లను ప్రారంభించగలిగామంటే దానికి ప్రధాన కారణం మన రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేకించి ముఖ్యమంత్రి గారు, కేంద్రమంత్రి వెంకయ్యానాయుడు గారు. ఢిల్లీలో పర్స్యూ చేసి కొత్త రాష్ట్రం విద్యావిధానపరంగా ముందుండాలని వారిని కోరడం జరిగింది. తరువాతి విద్యాసంత్సరానికి మిగిలిన రెండు విశ్వవిద్యాలయాలను తీసుకువచ్చి, అన్ని విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్లు తీసుకోవాలని ఆలోచనలో ఉన్నాము. దానితో పాటు ప్రభుత్వానికి రెగ్యులర్ యూనివర్సిటీస్ కాకుండా, ఏవైతే ఇప్పుడు నీడ్ ఆఫ్ ది అవర్ ఉన్నాయో, ఎనర్జీ, వాటర్ రిసోర్సెస్, లాజిస్టిక్, హాస్పిటాలిటీ ఇటువంటి ఇన్నొవేటివ్‌గా ఉండే విశ్వవిద్యాలయాలకు శ్రీకారం చుడుతున్నాము. పెట్రోలియం యూనివర్సిటీ కూడా వస్తుంది. వీటన్నింటిని కూడా సరిచూసుకుంటూ అన్ని జిల్లాలలో పెట్టాలనేది మా ఆలోచన.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ మధ్యకాలంలో ప్రకటించినటువంటి విశ్వవిదాలయాలన్నీ కూడా ప్రారంభమవుతున్నాయి, అలాగే అడ్మిషన్లు కూడా ప్రారంభమవుతున్నాయి. గిరిజన విశ్వవిద్యాలయం మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. మంత్రిగారు ఇప్పుడు చెప్పడం నేను విన్నాను.

ఉ. 11.30

అయితే, వచ్చే సంవత్సరానికల్లా అకడమిక్ ఇయర్ ప్రారంభమవుతుందా? ప్రారంభమయితే, ఎన్ని సీట్లు ఉంటాయి? ఆ విశ్వవిద్యాలయాల బడ్జెట్ ఎంత? విజయనగరం జిల్లా, ఎస్.కోట, క్రొత్తవలస మండలంలో గిరిజన విశ్వవిద్యాలయానికి సంబంధించిన భూమిని తీసుకోవడం జరిగింది. అయితే, ఆ విశ్వవిద్యాలయం ఇంకా ప్రారంభం కాలేదు కాబట్టి, విశ్వవిద్యాలయాల స్టేటస్ ఎంతవరకూ వచ్చిందో తెలియజేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో సెంట్రల్ యూనివర్శిటీని మంత్రిగారు ప్రారంభించారు. కానీ, అక్కడ వాటిని ఫాలోఅప్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ లైజనింగ్ ఆఫీసర్లు ఎవరూ ఉండడం లేదు. అలాగే, రెగ్యులర్ అడ్మిషన్లు కాకుండా, అరకొరగా అడ్మిషన్లు చేయవలసి వస్తోంది. నా సలహా ఏమిటంటే, రెగ్యులర్ లైజనింగ్ అధికారులుగా ఒక ఐఏఎస్ ఆఫీసర్ని పెడితే బావుంటుంది. ఆ దిశగా తగిన ఆలోచన చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. కర్నూలు జిల్లాలోని ట్రిపుల్ ఐటిలో అడ్మిషన్లు జరిగాయని చెపుతున్నారు కానీ, అక్కడ అడ్మిషన్లు ఇంకా ప్రారంభం కాలేదు, వీటికి సంబంధించిన సమాచారాన్ని కూడా మంత్రిగారు అందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, పాచిపెంట అనేది ఏజెన్సీ ప్రాంతం. అయితే, షెడ్యూల్డు ఏరియాలో ట్రైబల్ యూనివర్శిటీని పెట్టాలని గతంలో అనుకున్నారు. తరువాత దానిని ప్లెయిన్ ఏరియాకి మార్చడంతో, ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులు మా ప్రాంతంలో కాకుండా, వేరే ప్రాంతానికి తీసుకువెడుతున్నారన్న అభిప్రాయంలో ఉన్నారు కాబట్టి, ఆ విషయం మంత్రిగారి దృష్టిలో ఉంటే తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

డా. యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ : రాష్ట్రం విడిపోయిన తరువాత సీమాంధ్ర ప్రాంతంలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన కానీ, ఉద్దేశం కానీ ఏమైనా ఉంటే ఆ వివరాలను తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు: సోదరులు డా. ఎం. గేయానంద్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయా ప్రాంతాలలో ట్రిపుల్ ఐటి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. అయితే, ఐఐఎం, ఐఐటి మొదలైన వాటికి సంబంధించి ఎక్కడైతే ఇన్స్టిట్యూషన్లు వస్తాయో, అక్కడే

టెంపరరీ అకామడేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం అటువంటి అకామడేషన్లకు తగిన స్థలం లేకపోవడం మరియు ఫ్యాకల్టీలకు సంబంధించిన సమస్యలు కూడా ఉండడంతో కాంచీపురంలో ప్రస్తుతం అడ్మిషన్లు ప్రారంభమయి, తరగతులు కూడా మొదలయ్యాయి. కావున ట్రిపుల్ ఐటీకి సంబంధించిన అడ్మిషన్లు మొదలయ్యాయి. ట్రైబల్ యూనివర్శిటీలే కాకుండా, మధ్యప్రదేశ్‌లో ఉన్న అమరకంఠ విశ్వవిద్యాలయం లాగా ఒక మెంటార్ యూనివర్శిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే విద్యాసంవత్సరం నుంచి అడ్మిషన్లు మొదలవుతాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ యూనివర్శిటీలను ఫాలోఅప్ చేసే లైజనింగ్ అధికారులు లేరని అన్నారు కానీ, అది కరెక్టు కాదు. ఇందుకు సంబంధించి డిపార్టుమెంటు తరఫు నుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ కమీషనర్, ఇతర అధికారులు మొదలైన వారితోపాటు ఢిల్లీలో కూడా కమీషనర్, మరియు ముగ్గురు అధికారులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అంతేగాకుండా, కేంద్ర మంత్రి శ్రీ ఎం. వెంకయ్యనాయుడు గారు కేబినెట్‌లో కీలకమైన పాత్ర పోషిస్తున్నారు కావున మేము ఎప్పుడన్నా ఢిల్లీకి వెళ్ళినప్పుడు ఆయన ద్వారా సంబంధిత మంత్రులను పిలిపించుకుని అన్ని అంశాలను నోట్ చేసుకుంటున్నాము. ముఖ్యమంత్రిగారు కూడా ఢిల్లీ వెళ్ళినప్పుడల్లా పై అంశాలను నోట్ చేసుకుని, ఎక్కడెక్కడ ఏయే అంశాలు పెండింగులో ఉన్నాయో పరిశీలించి వాటిని ఫాలోఅప్ చేస్తున్నారు. నేను ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు కూడా ఆయన స్వయంగా చెప్పిన మాటలు ఏమిటంటే, క్యాబినెట్ నోట్ అప్రూవల్ అయిపోయిన తరువాత డబ్బులు వచ్చిన వెంటనే, రాబోయే విద్యాసంవత్సరానికల్లా ఖచ్చితంగా వీటిలో అడ్మిషన్లు మొదలయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## టి.టి.డి లో ఏజెంట్లు

ప్రశ్న నెం.8673 (7)
శ్రీ టి.డి. జనార్థన్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) తిరుమల తిరుపతి దేవస్థానంలో దర్శనాలను ఎవరైనా ఏజెంట్లు నిర్వహిస్తున్నారా?
(ఆ) అయితే, ఆ ఏజెంట్లను తొలగించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాల రావు)

(అ) లేదండీ.
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి.డి. జనార్థన్ (నామినేటెడ్): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు లేదు, కాదు అని సమాధానం చెపుతున్నారు. అయితే, తిరుపతిలో తిరుమలకు సంబంధించి ప్రజలకు జవాబుదారీ ఉందా లేదా? నేడు కలియుగంలో భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి అని ఎంతో

ఆదరం చూపించే పరిస్థితులు ఉన్నాయి. ప్రజల ఆదాయంతోనే అక్కడ చాలా మంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగాలు చేస్తున్న సిబ్బంది, బాధ్యతాయుతమైన అధికారులు ఏ మాత్రం ప్రజలకు జవాబుదారీ లేనటువంటి విధంగా, లెక్కలేనట్లుగా సమాధానం చెపుతున్నారని తెలుస్తోంది. అక్కడి మనుషులు, మనుషులను మనుషుల్లాగా చూడడం లేదు. కొంతమంది భక్తులు చలిలో బయట ఉన్నా, వర్షంలో ఉంటున్నా, మరొకరు ప్రజాప్రతినిధుల నుంచి ఏమైనా ఉత్తరాలు తీసుకువెళ్ళినా, ఆ ఉత్తరాల ద్వారా వారిని లోపలికే రానివ్వరు. ఈ ఉత్తరాలు వ్రాసినా కూడా కొన్ని ఉత్తరాలకు నార్మల్‌గా ప్రవేశాలు ఉంటాయి. మరికొన్ని ఉత్తరాలకు ఫోన్లు రావాలని అక్కడి సిబ్బంది అంటారు. ఫోన్లు చేస్తే, ఫోన్లను ఎత్తరు, సమాధానం చెప్పరు. ఇటువంటి పద్ధతి ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? ఇటువంటి అతీతమైన పద్ధతులు ఎక్కడైనా ఉన్నాయా? ఇటువంటి వాటిపై నియంత్రణ ఏమీ చేయరా, లేక చేయలేరా? మీకు ఒక లైవ్ ఎగ్జామ్‌పుల్ చెపుతాను. మా దగ్గర ఉన్న ఒక వ్యక్తి ప్రజాప్రతినిధి వ్రాసిన ఉత్తరం తీసుకుని తిరుపతికి వెళితే, ఆయనకు సంబంధిత ప్రజాప్రతినిధులు ఫోన్ చేస్తే తప్ప దర్శనం మిగతావి రావన్నారు. ఫోన్ చేస్తే ఎన్ని గంటలైనా సిబ్బంది ఎవరూ ఫోన్ ఎత్తడం లేదు. అయితే, అక్కడే ఉండి ఆయన బాధపడుతున్న ఈ పరిస్థితులలో ప్రక్కన మరొక వ్యక్తి వచ్చి, ఏమిటండీ మీకు దర్శనం కావాలా అని అడిగారు. దర్శనం కావాలంటే, ఇటు రండి నేను ఇస్తానని ప్రక్కన ఉన్న మరొకాయనకు చెపితే, ఆయన లోపలకి వెళ్ళి బయటకు వచ్చి, వెంటనే దర్శనం ఇప్పించి పంపించారు. ఇదేమిటి మాకు ఎం.ఎల్.ఎ. గారి ఉత్తరం ఉన్నా, దర్శనం త్వరగా దొరకలేదు, వాళ్ళెవరో వేరొక ఉత్తరం ఇచ్చి పంపించారంటే అర్థం ఏమిటి? తిరుపతి వెళ్ళిన వ్యక్తి నా కళ్ళకు కట్టినట్లు పేర్లతో సహా ఈ విషయం చెప్పాడు. నేను ఈ విషయాన్ని జేఈఓ గారికి చెపితే, నాకు ఆయన ఫోన్ కలవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఆ తరువాత ఆయన దయతలచి మాట్లాడినా ఇర్రెస్పాన్సిబుల్ సమాధానం వచ్చింది. ప్రజల పన్నుల ద్వారా వచ్చే ధనంతో వారు జీతాలు తీసుకుంటున్నారా, లేక పెత్తనం చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు.

మరొక అంశం ఏమిటంటే, సమాచార హక్కు చట్టం టిటిడికి వర్తిస్తుందా, వర్తించదా? ఈ అతీతమైన పద్ధతి ఏమిటి? మంత్రిగారు ఈ పద్ధతిని ఏమైనా చక్కబెడతారా, లేదా? ప్రజాప్రయోజనాల దృష్ట్యా వచ్చిన భక్తులకు బాధ్యతాయుతంగా సమాధానం చెప్పే వ్యవస్థను అక్కడ తక్షణమే ఏర్పాటు చేయాలి. అక్కడ ప్లెజెంట్‌గా, ప్లీజింగ్‌గా ఉండాలి తప్ప, లెక్కలేనితనం ఉండకూడదని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాము.

శ్రీ మెట్టు గోవింద రెడ్డి (స్థానిక సంస్థలు, అనంతపూర్): అధ్యక్షా, ఎం.ఎల్.ఎ., ఎం.ఎల్.సి లకు సంబంధించి దర్శనం టిక్కెట్లను అక్కడి సిబ్బంది సుమారు రూ.10,000, రూ.20,000లకు బ్లాకులో వాటిని అమ్ముతున్నారు. అటువంటి వారిపైన ఫిర్యాదులు ఇస్తే, అప్పుడు బ్లాకులో టిక్కెట్లు అమ్ముతున్నారన్న విషయాలు తెలిశాయి.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, వీటన్నిటికీ ఒకటే రెమిడీ సార్. విఐపి, ప్రోటోకాల్ దర్శనాలు అన్నీ రద్దు చేసి దేవుడి దగ్గర అందరూ సమానమే నంటే అందరూ క్యూ లైన్లలో వచ్చి స్వామి వారి దర్శనం చేసుకుంటారు. ప్రస్తుతం ఉన్న విధానాన్ని రద్దు

చేసి ఇటువంటి ప్రతిపాదన ఏర్పాటు చేయాలి. అలహాబాద్ హైకోర్టు ఒక అంశంపై జడ్జిమెంట్ కూడా ఇచ్చింది. వాటిని మనం అమలు చేయాలి. ఎందుకంటే, దాదాపు రెండు లక్షల మంది ప్రజలు స్వామి దర్శనం కోసం క్యూ లైన్లలో నుంచుంటే, వారిని కాదని మనం ముందుకు పోతున్నాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (మైకు లేకుండా) : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బి. చెంగల్ రాయుడు గారు చెప్పిన అంశాన్ని మేము సపోర్టు చేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ ! సభ్యులందరి అభిప్రాయాలు ఒకటిగానే ఉన్నాయి. అక్కడ సమస్యలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వాటి గురించి మా కంటే మీకే బాగా తెలుసు. ఎందుకంటే, మీరు సంబంధిత మంత్రి. కాబట్టి గౌరవ సభ్యుల అభిప్రాయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని సూక్ష్మంలో మోక్షం చెప్పండి.

ఉ.11.40

శ్రీ పి.మాణిక్యాలరావుః అధ్యక్షా, మన జనార్థన్ గారు..

శ్రీ టి.డి. జనార్థన్ ః అధ్యక్షా, ఈ విషయంలో అందరి మనోభిప్రాయం ఒక్కటే. ఒక్కొక్కసారి అసలు ఈ తిరుపతి ఆంధ్రప్రదేశ్‌లో ఉందా, లేదా అనే సందేహం కూడా మాకు కలుగుతోంది. ఎందుకంటే, ఎవరైనా ఒక భక్తుడు తిరుపతికి వెళుతుంటే, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజాప్రతినిధులైనటువంటి ఎమ్మెల్యేనో, ఎమ్మెల్సీనో ఒక లెటర్ ఇస్తే ఆ లెటర్‌ని టిటిడి అధికారులు అసలు ఆనర్ చేయడం లేదు. పైగా ఒక నిబంధన పెట్టారు. మేము క్లియర్‌గా అడుగుతున్నాము. ఒక నెలకి 20, 30, 15, 10 లెటర్లకు దర్శన సౌలభ్యం కల్పిస్తారా అన్నది స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఆ 10 లెటర్లు మేము ఇస్తే అవి కూడా ఆనర్ చేయడం లేదు. అక్కడ భక్తులు ఇబ్బందిపడుతున్నారు కాబట్టి భక్తుల గురించి అడుగుతున్నాము. భక్తులకు లెటర్ ఇవ్వమనే నిబంధన ఉందా, లేదా? ఉంటే దాన్ని అలా చేస్తారా, లేదా అనేది మంత్రి గారు సూటిగా చెప్పాలి. ప్రజా ప్రతినిధుల లెటర్లకు విలువ ఉందా, లేదా అనేది చెప్పండి.

శ్రీ మెట్టు గోవిందరెడ్డిః ఒక్క నిమిషం అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్ః గోవింద రెడ్డి గారూ.. మినిస్టర్ గారు చెబుతారు. కూర్చోండి.

శ్రీ మెట్టు గోవిందరెడ్డిః ఒక్క నిమిషం మైకివ్వండి సార్.

మిస్టర్ ఛైర్మన్ః ఏం మాట్లాడతారండీ. అందరూ చెప్పిందే చెబుతారు. గోవిందరెడ్డి గారూ, please take your seat, మంత్రి గారిని చెప్పనివ్వండి.

శ్రీ పి.మాణిక్యాలరావుః అధ్యక్షా, సోదర సభ్యులు శ్రీ టి.డి. జనార్థన్ గారి ఆవేదన మాకు అర్థమైంది. తిరుమల తిరుపతి దేవస్థానంలో కార్యక్రమాలు చాలా క్రమశిక్షణతో

జరుగుతున్నాయి. రోజుకు కనీసం 65 వేల మంది నుండి గరిష్టంగా 1,10,000 మంది భక్తుల వరకు ప్రతి రోజూ దర్శనం చేసుకుంటున్నారు. ఎక్కడా కూడా మామూలు సాధారణ భక్తులకు గానీ, ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వాళ్లకు కూడా ఏ రకమైన ఇబ్బంది లేదు. సభ్యులు శ్రీ బి.చెంగల్రాయుడు గారు చెప్పినట్లుగా, మిగిలిన మిత్రులు, పెద్దలు సూచించినట్లుగా ఎక్కడైనా ప్రాబ్లం వచ్చేది ఉందంటే ఈ లెటర్స్ దగ్గరే. విఐపి లెటర్లు మనం అనుకున్న దానికంటే ఎక్కువగా ఇవ్వడం గానీ, లేదా, ఇందాకే పెద్దలు చెబుతూ పది వేల రూపాయలకు లెటర్లు అమ్మినట్లుగా చెప్పారు. లెటర్‌హెడ్స్ డూప్లికేట్స్ తయారు చేయడం గానీ, అవసరమైన వ్యక్తికి కాకుండా ఖాళీ లెటర్లు కొంతమందికి ఎమ్మెల్యేలు ఇచ్చినందువల్ల గానీ కొన్ని లెటర్లు మిస్‌యూజ్ అవుతున్నాయి. దీని మీద విజిలెన్స్ నిఘా పెట్టడం జరిగింది. అది కూడా విజిలెన్స్ వాళ్లు పట్టుకున్న సంఘటన పేపర్లో వచ్చిన విషయాన్నే పెద్దలు చెబుతున్నారు. ఇది టిటిడి విజిలెన్స్ వాళ్లు పట్టుకున్నదే. దీని మీద తప్పనిసరిగా ఆలోచించవలసిన అవసరముంది. సభ్యుల సూచన మేరకు అసలు విఐపినే డైరెక్టుగా దర్శనానికి వెళ్లడం, ఆ విఐపి ఎవరైతే ఉన్నారో అంటే శాసన సభ్యుడు గానీ, శాసన పరిషత్తు సభ్యుడు గానీ వారు, వారి కుటుంబ సభ్యులకు విఐపి దర్శనం పరిమితం చేస్తే, అసలు ఈ లెటర్స్ అన్న విధానం లేకపోతే మిస్‌యూజ్ అయ్యే అవకాశం అసలు ఉండదు. తప్పనిసరిగా ఈ సూచన మంచి సూచన. దీని మీద మన సభ్యుల్లో కూడా రకరకాల భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. కొంతమంది ఈ విధానం ఉండాలని, కొంతమంది అక్కర్లేదని అంటున్నారు. అందువల్ల, శాసన సభ్యులతో ఒకసారి డిస్కస్ చేద్దాము.

అలాగే, పెద్దలు శ్రీ టి.డి.జనార్ధన్ గారు అడిగారు. గవర్నమెంట్ ఫండ్ నుండి ట్యాక్సు రూపేణా సింగిల్ పైసా కూడా ఈ దేవస్థానానికి రాదు. భక్తులు చెల్లించే కానుకలు మాత్రమే. రెండవదేమంటే – సమాచార హక్కు చట్టం క్రింద..

శ్రీ టి.డి.జనార్ధన్ః పన్నులు అని అనలేదు. ప్రజల కానుకల ద్వారా మాత్రమే అన్నాను.

శ్రీ బి.చెంగల్ రాయుడుః పది సార్లు పన్నులు అని అన్నారు మీరు.

శ్రీ పి.మాణిక్యాలరావుః దాని గురించే చెబుతున్నాను. జనార్ధన్ గారి ఉద్దేశం అదే. భక్తులు చెల్లించే డబ్బులనే ఉద్దేశంతోనే ఆయన అడిగారు గనుక, భక్తులు చెల్లించేదానికి ఖచ్చితంగా జవాబు చెప్పి తీరవలసిన అవసరం ఉంది. అయితే, కోర్టు ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం పరిధిలోకి తితిదే రాదని ఉన్నా, దేవాదాయ శాఖ అన్ని దేవాలయాలకు ఒక సర్క్యులర్ ఇవ్వడం జరిగింది. భక్తులు ఏ ప్రశ్న వేసినా దానికి ఖచ్చితంగా సమాధానం ఇవ్వాలని చెప్పాము. భక్తులకు దేవాలయం జవాబుదారీగా ఉండి తీరాల్సిన అవసరముందన్నది చెప్పాము. అలాగే ఈ లెటర్స్ విషయంలో పెద్దలు జనార్ధన్ గారు ఏదైతే చెప్పారో కొంచెం ఈ సభ తర్వాతైనా పేర్లు నాకివ్వగలిగితే, ఆ మీడియేటర్ ఎవరో, అసలు ఇప్పించిన వాడు ఎవరనేది చూస్తే తెలుస్తుంది. ఎందుకంటే బాధ్యతగల పదవుల్లో ఉన్న వ్యక్తులం మనం. మనం కూడా ఎవరో వదిలేసినట్లు ఈ విషయాన్ని గాలికి వదిలేస్తే మంచిది కాదు. తప్పనిసరిగా వాళ్ల మీద చర్యలు తీసుకుందాము.

దేవాలయం పవిత్రంగా ఉండాలి. అక్కడికి వెళ్లే వాళ్లం మనం కూడా పవిత్రంగా ఆలోచన చేయాల్సిన అవసరముంది. తిరుమలలో వసతి సౌకర్యాల విషయంలో గానీ, ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న వాళ్లకు గానీ ఏ రకమైన ఇబ్బంది లేదు. డైరెక్టుగా దర్శనానికి వచ్చిన వాళ్లు కంపార్ట్‌మెంట్లలో మూడు, నాలుగు గంటలు వేచి ఉన్నా వాళ్లకి బటర్‌మిల్క్, మిల్క్, ఆహారం ఉచితంగా అందిస్తున్నాము. ఏ రకమైన సమస్య వీళ్లకి లేదు. కేవలం విఐపి లెటర్స్ ఎక్కడైతే ఉంటున్నాయో ఇక్కడే కొంత ఇబ్బంది జరుగుతోంది. దీని మీద పునరాలోచన చేయవలసిన అవసరముంది. అందరం కూడా డిస్కస్ చేద్దాము. తప్పనిసరిగా దీన్ని ఎట్లా మిస్‌యూజ్ కాకుండా చేయాలనే దాని మీద పెద్దలతో కూర్చుని ఒకసారి మాట్లాడి చూద్దాము. అలాగే అక్కడి అధికారుల నుండి సరైన సమాధానం లేదనేది చెప్పారు. ఖచ్చితంగా ఎవరైతే శాసన సభ్యులు గానీ, శాసన మండలి సభ్యులు గానీ వీరికి..

మిస్టర్ ఛైర్మన్ః మినిస్టర్ గారూ.. you have agreed for a meeting. Janardhan garu.. please hear me.

శ్రీ టి.డి.జనార్ధన్ః అధ్యక్షా, మంత్రి గారు విఐపిలు ఇచ్చిన ఉత్తరాలను తప్పుపడుతున్నారే తప్ప, విజిలెన్స్ ఏం చేస్తుందనేది చెప్పడం లేదు. ఇంకొక మాట చెబుతానండీ. విజిలెన్స్ ఎంత బాగా పనిచేస్తోందనేది చెప్పడానికి ఇది ఉదాహరణ. ఒక అధికారి నడుస్తూ పోతుంటాడు. ఆయన వెనుక పారిశ్రామిక వేత్తలు పాతిక మంది పోయిన సంఘటన నా దగ్గర ఉంది. అట్లా ఉంటే విజిలెన్స్ బాగా పనిచేస్తోందని మంత్రి గారు అంటున్నారు. విజిలెన్స్ ఏం పనిచేస్తోంది సార్?

MR.CHAIRMAN: Minister garu.. we will have a meeting here. That's all. Why discussion on this subject. These are the things to be discussed in the Chambers, but not here. We will have a meeting.

శ్రీ టి.డి.జనార్ధన్ః నేను ఇచ్చిన లెటర్స్ ఆనర్ చేయకపోతే నేను స్వయంగా మనిషిని పంపించాను.

MR.CHAIRMAN: We will have a meeting on this.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, ఇంతకుముందు ఈ ఇష్యూ హౌస్‌లో డిస్కషన్‌కు వచ్చినప్పుడు ఇక్కడొక కౌంటర్ పెట్టాము. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి కుటుంబ సభ్యులు ఎవరైనా తిరుమలకు వెళుతున్నప్పుడు ఇక్కడ ఇన్‌ఫార్మ్ చేస్తే, వాళ్లు అక్కడ ఎరేంజ్ చేసి మళ్లీ ఫోన్ చేసి చెబుతారు. ఆ మెకానిజం ఇంకా ఉంది కదా. ఒక్కటి సార్. I want to make an appeal to the House. ప్రపంచంలోనే ఏ రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్ ఇంత పర్‌ఫెక్ట్‌గా రన్ కావడం లేదు. అక్కడ ఆఫీసర్లకు చాలా కన్‌స్ట్రెయింట్స్ ఉన్నాయి. నేను ఒకప్పుడు విఐపి పాసులు తీసేద్దామనుకుంటే, 'that is impossible Sir, no Officer can run it' అని అన్నారు. ఎవ్వరం నడపలేమని అన్నారు. కొన్ని ల్యాప్సెస్ ఉంటాయి. కానీ, టిటిడి అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి నేను అక్కడ పనిచేశాను కాబట్టి చెబుతున్నాను. ప్రతిరోజూ 70, 80 వేల మందికి భోజనాలు ఏర్పాటు చేయాలి.

శ్రీ టి.డి.జనార్ధన్ః మీరు పని చేసిన కాలం వేరు. మధ్యలో చాలా జబ్బులు వచ్చాయి.

శ్రీ సి.రామచంద్రయ్యః లేదండీ. ఏమౌతోందంటే..

మిస్టర్ ఛైర్మన్ః రామచంద్రయ్య గారూ.. we will have a meeting and discuss.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః వైకుంఠ ఏకాదశి సందర్భంగా కౌంటర్ పెట్టండి సార్.

మిస్టర్ ఛైర్మన్ః శ్రీనివాసులు నాయుడు గారూ.. ప్లీజ్ సిట్ డౌన్. రామచంద్రయ్య గారూ.. ప్లీజ్ సీట్ డౌన్. మినిస్టర్ గారూ.. దయచేసి కూర్చోండి. నారాయణ రెడ్డి గారూ కూర్చోండి. Next Question.

## 108, 104 సేవలు

ప్రశ్న నెం.8578 (8)
సర్వశ్రీ కోలగట్ల వీరభద్రస్వామి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) 108, 104 సర్వీసులకు సంబంధించి జిల్లా వారి వివరాలు మరియు వాటిలో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య ఎంత?
(ఆ) నిధుల కొరత మూలంగా అనేక అత్యవసర సర్వీసులు ప్రభావితమవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి తేబడిందా?
(ఇ) అయితే, ఈ సర్వీసులను సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖామాత్యులు (డా. కామినేని శ్రీనివాస్) :

అ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**గౌరవనీయులైన శాసనపరిషత్తు సభ్యులు సర్వశ్రీ కోలగట్ల వీరభద్రస్వామి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మరియు పిల్లి సుభాష్ చంద్రబోస్ గారలు ఇచ్చిన నోటీసు ప్రశ్న నెం.8578లోని (ఎ) ఖండానికి సమాధానం**

| వరుస సంఖ్య | జిల్లా సంఖ్య | 108 అంబులెన్స్‌ల సంఖ్య | 108 సర్వీసులలో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య | 104 ఎంహెచ్‌యుల సంఖ్య | 104 సర్వీసులలో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 28 | 140 | 20 | 89 |
| 2 | విజయనగరం | 27 | 138 | 17 | 81 |
| 3 | విశాఖపట్టణం | 43 | 197 | 20 | 102 |
| 4 | తూర్పు గోదావరి | 40 | 188 | 24 | 115 |
| 5 | పశ్చిమ గోదావరి | 34 | 163 | 21 | 109 |
| 6 | కృష్ణా | 35 | 161 | 20 | 92 |
| 7 | గుంటూరు | 35 | 160 | 24 | 113 |
| 8 | ప్రకాశం | 32 | 148 | 20 | 92 |
| 9 | నెల్లూరు | 28 | 129 | 20 | 96 |
| 10 | చిత్తూరు | 40 | 186 | 24 | 119 |
| 11 | కడప | 28 | 133 | 22 | 101 |
| 12 | అనంతపురము | 37 | 175 | 23 | 109 |
| 13 | కర్నూలు | 32 | 149 | 20 | 103 |
| | **మొత్తం** | **439** | **2067** | **275** | **1321** |

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు అనేక సందర్భాలలో రాష్ట్రంలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లి సమీక్షలు జరపడం మనం పత్రికలు, టీవీల ద్వారా చూస్తూనే ఉన్నాము. మరి 108, 104 మీద పూర్తి స్థాయిలో ఆయన మంత్రి అయిన దగ్గర నుండి సమీక్షలు జరపలేదని అనుకుంటున్నాము. అంకెలైతే ఇవ్వడం జరిగింది. 439 అంబులెన్సులు పనిచేస్తున్నట్లుగా మంత్రిగారు రాతపూర్వకంగా తెలియజేశారు. వాస్తవానికి అందులో 350 కూడా పనిచేయడం లేదని తమ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. దానికి ముఖ్య కారణం 2005లో వచ్చిన వెహికల్స్ పది సంవత్సరాలు పూర్తయ్యి అనేక రిపేర్లు వచ్చి, నిధులు లేక ఆ రిపేర్లు చేయించలేక అంబులెన్స్‌లు షెడ్లలో ఉన్న పరిస్థితి మరి మంత్రి గారికి తెలుసా, లేదా అని అడుగుతున్నాను.

ఉ.11.50

104 సర్వీసుల విషయం గొప్పగా ఉన్నప్పటికీ నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంవల్ల సిబ్బంది చాలా అవస్థలు పడుతున్నారు. వాహనాలు పాతపడిపోయాయి. ఒక్కో సందర్భంలో ఆయిల్ / డీజిల్ లేక నడిరోడ్డుపైన వాహనాలు ఆగిపోయే పరిస్థితి

నెలకొంది. గతంలో 108కి ఫోన్ చేస్తే పూర్తి సౌకర్యాలతో ఆసుపత్రికి చేరతామనుకునే ప్రజలు ఈనాడు 108కు ఫోన్ చేయడానికే భయపడుతున్నారనే పరిస్థితి ఎదురవుతున్నది. 'సి' ప్రశ్నకు సమాధానంగా ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని మంత్రిగారు సమాధానమిచ్చారు. సర్వీసులను సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలేమిటనే ప్రశ్నకు చర్యలు తీసుకుంటే తీసుకున్నామని చెప్పాలి లేకపోతే, తీసుకుంటామని చెప్పాలి గానీ ఉత్పన్నం కాదని చెప్పడం సరైన సమాధానం కాదని మేము భావిస్తున్నాము. వాస్తవానికి 108ని 2005 వ సంవత్సరంలో ప్రవేశపెట్టారు. 10 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో, అనేకమంది ప్రజలు ఆ సేవలను వినియోగించుకుంటున్నారు కాబట్టి, ఆ సర్వీసులను మరింతగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. కానీ, ఈ పరిస్థితులలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వక, ఉన్న వాహనాలకు రిపేర్లు చేయకపోతే ఎలా? కొన్ని సందర్భాలలో 108 వాహనాలు అందుబాటులో ఉంటున్నప్పటికీ, అందులోని ఎక్విప్‌మెంట్ పాతబడిపోయి అవసరమైనప్పుడు ఫస్ట్ ఎయిడ్ ఇవ్వడానికి కూడా పనికిరాని పరిస్థితిలో ఉన్నాయని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. పాత వాహనాలను పూర్తిస్థాయిలో రిపేరు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, కొన్ని వాహనాలు పాతపడిపోయి రిపేరు దశకు వచ్చాయి. అందుకని, రూ.30 కోట్లతో 278 వాహనాలకు టెండర్లు పిలిచాము. అవి కూడా ఫైనలైజ్ అయ్యాయి. త్వరలోనే వాటిని రీప్లేస్ చేస్తాము. 108, 104 సర్వీసులకు సంబంధించి మేము ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాము. వాటికి ఎక్విప్‌మెంట్ కూడా మార్చేందుకు రూ.10 కోట్లు ఇచ్చాము. మొత్తం రూ.50కోట్లు ఉంటే అందులో రూ.30 కోట్లు ఖర్చయింది. గతంలో ఈ సర్వీసులను ఏర్పాటు చేసినప్పుడు 2011-12లో ఒక్కో వాహనానికి నెలకు రూ.95 వేలు చొప్పున ప్రతి సంవత్సరం 8 శాతం పెంచాలని అనుకున్నాము. అందుకు ప్రతి నెలా లక్షా ముప్పై వేలు కడుతున్నాము. అన్ని వాహనాలలో జిపిఎస్ విధానం ఏర్పాటు చేశాము. అప్పుడు పెట్టిన bench mark 1856 ఎమర్జెన్సీ కేసులను డీల్ చేయాలి. కానీ, ఇప్పుడు ప్రతినెలా 2031 కేసులను డీల్ చేస్తున్నాము. గర్భిణీ స్త్రీ విషయంలో మన బెంచ్ మార్క్ 14645 మందికి సర్వీసునందించాలనుంటే ఇప్పుడు 27696 మందికి సర్వీసులను అందచేస్తున్నాము. వాహనాలు నెలకు సగటున 4,500 కి.మీ. తిరగాల్సి ఉంటే 5,732 కి.మీ. తిరుగుతున్నాయి. అర్బన్ ఏరియాలో 20 ని.లకు టార్గెట్ పెట్టుకుంటే 18 నిముషములకల్లా వాహనాలు వస్తున్నాయి. రూరల్ ఏరియాలో 25 ని.లు టార్గెట్ పెట్టుకుంటే 3 సెకన్లు ఆలస్యంగా వస్తున్నాయి. ట్రైబల్ ఏరియాలో 30 ని.లకు గాను 25 ని.లలోనే గమ్యం చేరుకుంటున్నాయి.

104 సర్వీసుల విషయమై టెండర్లు మార్చి వాహనాలు కొత్త విధంగా ఉండేలా ఏర్పాటు చేస్తున్నాము. అందులో డాక్టరుతో సహా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నాము. అందుకు ప్రతినెలా నిర్వహణ కొరకు రూ.1,00,004 లతోబాటు రూ.40,000ల మేరకు మందులను కూడా ప్రొవైడ్ చేస్తున్నాము. అందుకు గాను ఇప్పటికే టెండర్లను పిలిచాము. ఆ సర్వీసులలో ఒక ఫుల్ టైం డాక్టరు, నర్సు, ఫార్మాసిస్ట్, డ్రైవర్ తో కలిపి ఒక బృందంగా గ్రామాలకు వెళ్లే విధంగా ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి : 108 సర్వీసులు ప్రవేశపెట్టబడిన తరువాత ఈ పదేళ్ల కాలంలో ప్రజలు వాటి వినియోగానికి బాగా అలవాటు పడ్డారు. గర్భిణీ స్త్రీల విషయంలో 108, 104 సర్వీసు ఎక్కువ ప్రయోజనకరంగా ఉందని మంత్రిగారు చెప్పారు. అయితే, వాహనాల మైలేజీ ఎక్కువవుతోందని మంత్రిగారు చెప్పారు అందుకు ప్రత్యామ్నాయంగా వాహనాలను పెంచాలని నేను కోరుతున్నాను. 2005లో ప్రవేశపెట్టబడిన వాహనాల కంటే ఒక్క వాహనం కూడా ఇప్పటికి కొత్తది కొనలేదు. ఉన్న వాహనాలేమో మూలకు చేరిపోయాయి. 104లో పనిచేస్తున్న సిబ్బందికి గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. 104కి ఫోన్ చేస్తే వాటి తాలూకు సిబ్బంది ఎప్పుడూ కలెక్టరేట్ లేదా డిఎమ్ అండ్ హెచ్‌వో దగ్గర ధర్నాలు చేస్తూ కనిపిస్తున్నారు. ఈ విధంగా అయితే ప్రజలకు సేవలు ఎలా అందుతాయి? ఎప్పటికప్పుడు జీతభత్యాలు అందజేస్తేనే సిబ్బంది బాగా పనిచేయగలుగుతారని మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ : ఇంతకుముందు చెప్పినట్లుగానే 278 వాహనాలకు టెండర్లు పిలిచాము. ఆ ప్రాసెస్ కూడా అయిపోయింది. త్వరలోనే వాటిని పాత వాహనాల స్థానంలో రీప్లేస్ చేస్తాము. డ్రాప్ బ్యాక్ సౌకర్యం ద్వారా ప్రభుత్వాసుపత్రులలో ప్రసవం అయిన ప్రతి తల్లీ, పిల్లను హాస్పిటల్‌నుండి ఫోన్ వెళ్లిన 30 ని.లలో వాహనం వచ్చి ఆసుపత్రి నుండి వారి ప్రాంతానికి తీసుకువెళుతుంది. వారి పక్కన వ్యక్తిగత సహాయకులు ఎవరూ లేకపోతే హాస్పిటల్ నుండి ఒక లేడీ అటెండర్ కూడా వారితో పాటు పంపించేందుకు ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి : 104 సిబ్బందికి గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు.

డా. కామినేని శ్రీనివాస్ : 104లో దాదాపు 1331 మంది సిబ్బంది ఉన్నారు. వాళ్లందరూ ఔట్ సోర్సింగ్ ద్వారా వచ్చారు. త్వరలోనే వాళ్లందరికీ జీతాలు చెల్లిస్తాము. కొత్త వాహనాల కొరకు టెండర్లు పిలిచాము. వాటిని మొత్తంగా మొబైల్ మెడికల్ యూనిట్‌లాగా మారుస్తున్నాము. పేషెంట్ల తాలూకు electronic records నిర్వహణ ఉండాలి. Lab సౌకర్యాలను కూడా పెంచుతాము. అలాగే, ఆయా వాహనాలలో జిపిఎస్ సౌకర్యం వంటివన్నీ త్వరలోనే ఏర్పాటు చేస్తాము. వీటికి హెల్త్ మిషన్ క్రింద కేంద్రప్రభుత్వం నుండి కూడా క్లియరెన్సు వచ్చింది. సభ్యులు అడిగిన ప్రశ్నకు నవంబరు వరకూ సిబ్బందికి జీతాలు ఇవ్వడం జరిగింది.

## రంగరాయ వైద్య కళాశాలలో డి.ఎం / ఎంసిహెచ్ కోర్సులు

ప్రశ్న నెం. 8681 (9)
శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ, ఎంఎల్‌సి

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడలో గల రంగరాయ వైద్య కళాశాలలో డిఎం/ ఎంసిహెచ్ కోర్సులను ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రిగారు (డా. కామినేని శ్రీనివాస్) :

అ) అవునండీ.

ఆ) ఈ క్రింది సూపర్ స్పెషాలిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు వర్తింపచేయడమయింది. ఎంసిఐ ఆమోదం అందవలసి ఉంది.

1. డిఎం (న్యూరాలజీ) -- 2
2. ఎంసిహెచ్ (యూరాలజీ) -- 2
3. ఎండి (సైక్రియాట్రి) -- 2

శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, తూర్పు, పశ్చిమగోదావరి): అధ్యక్షా, రంగరాయ వైద్య కళాశాలలో రోజూ దాదాపు 4000 మంది రోగులు పలు రకాల చికిత్సల కొరకు వస్తుంటారు. ఈ సంవత్సరంలో మంత్రిగారు 4 సార్లు వైద్య కళాశాలను సందర్శించారు. ఈ మధ్యనే పూర్తిస్థాయిలో కార్డియాలజిస్టును ఏర్పాటు చేశారు. 4000మంది పేషెంట్లు వచ్చినప్పుడు చాలా అవసరాలుంటాయి. PHCs, RHCs నుండి చాలా కేసులు మెడికల్ కాలేజీకి వస్తాయి. కాబట్టి, ఈ కళాశాలకు ఒక ప్రొఫెసర్, ఒక కార్డియాలజిస్ట్, ఒక న్యూరోసర్జన్ సరిపోరు. ఇప్పుడున్న acute shortage లో అన్ని బ్రాంచ్‌లలో డిఎం / ఎమ్‌సిహెచ్ కోర్సులు మొదలుపెడితే ఖచ్చితంగా పేషెంట్లకు మెరుగైన సేవలను అందించగలుగుతాము. ఆ కోర్సులను 2017-18లలో మొదలుపెట్టాలంటే వచ్చే సంవత్సరం ఏప్రియల్ నాటికి అప్లై చేయవలసి ఉంటుంది. అందుకొరకు ఒక clear road map వేసి తదుపరి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అన్ని బ్రాంచ్‌లు మొదలయ్యే విధంగా హాస్పిటల్‌ను బలోపేతం చేయాలని మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

## ముస్లిమ్‌లకు షాదీఖానాలు

ప్రశ్న నెం. 8610 (నక్షత్రం)(10)
షరీఫ్ మొహమ్మద్ అహ్మద్, ఎంఎల్‌సి

| స. నం | ప్రశ్న | జవాబు<br>శాదిఖనాల సంఖ్య వివరాలు (జిల్లాల వారి) | | | | | | | | | | | | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం | తూర్పుగోదావరి | పశ్చిమగోదావరి | కృష్ణ | గుంటూరు | నెల్లూరు | ప్రకాశం | అనంతపురం | చిత్తూరు | కడప | కర్నూలు | |
| అ) | రాష్ట్రంలోని 13 జిల్లాలలో 1995 నుండి 2004 వరకు ముస్లిమ్ ల కోసం ఎన్ని షాదిఖానాలను మంజూరు చేయడమైనది, | 2 | 2 | 0 | 17 | 0 | 48 | 21 | 15 | 33 | 33 | 35 | 0 | 38 | 244 |
| | ఎన్ని షాదిఖానాలు పూర్తి చేయడమైనది ; | 2 | 2 | 0 | 11 | 0 | 34 | 15 | 15 | 14 | 33 | 21 | 0 | 18 | 165 |
| ఆ) | 2004 నుండి 2014 వరకు మంజూరైన షాదిఖానాల వివరాలు ఏమి; | 1 | 1 | 2 | 4 | 22 | 3 | 6 | 9 | 4 | 3 | 15 | 38 | 1 | 109 |
| సి) | అసంపూర్తిగా ఉన్న షాదిఖానాల వివరాలు ఏమి, | 0 | 1 | 0 | 8 | 11 | 17 | 16 | 0 | 23 | 3 | 26 | 20 | 21 | 146 |
| | ఎప్పటి లోగా అవి పూర్తవుతాయి? | కొద్ది కాలంలో దశలవారిగా మంజూరైన షాదిఖానా మరియు ఉర్దూఘర్ లను పూర్తి చేయుటకు ప్రభుత్వం నిబద్ధతతో ఉన్నది. | | | | | | | | | | | | | |

డా. పల్లె రఘునాథ రెడ్డి : మొదటి ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రంలోని 13 జిల్లాలలో 1995 నుండి 2004 వరకూ 244 షాదీఖానాలు మంజూరు చేయడమైనది. వీటిల్లో 165 షాదీఖానాలు పూర్తి చేశాము. 79 షాదీఖానాలు అసంపూర్ణంగా ఉన్నాయి. రెండవ ప్రశ్నకు సమాధానంగా 2004 నుండి 2014 వరకూ మంజూరైన షాదీఖానాలు 109 కాగా, అందులో 42 పూర్తిచేయడం జరిగింది. 67 పెండింగ్‌లో ఉన్నాయి. మూడవ ప్రశ్నకు సమాధానంగా అసంపూర్తిగా ఉన్న షాదీఖానాలు మొత్తం 146 ఉన్నాయి.

మ.12.00

అసంపూర్తిగా ఉన్న 146 షాదీఖానాల వివరాలు జిల్లాలవారీగా చూస్తే, శ్రీకాకుళం జిల్లాలో ఏమీ లేవు. విజయనగరం జిల్లాలో ఒక షాదీఖానాను పూర్తిచేయవలసి ఉంది. విశాఖపట్నం జిల్లాలో అన్ని షాదీఖానాలను పూర్తిచేయడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లాలో 8 షాదీఖానాలు, పశ్చిమగోదావరి జిల్లాలో 11 షాదీఖానాలు, కృష్ణా జిల్లాలో 17 షాదీఖానాలు, గుంటూరు జిల్లాలో 16 షాదీఖానాలు, ప్రకాశం జిల్లాలో 23 షాదీఖానాలు, అనంతపురం జిల్లాలో 3 షాదీఖానాలు, చిత్తూరు జిల్లాలో 26 షాదీఖానాలు, కడప జిల్లాలో 20 షాదీఖానాలు, కర్నూలు జిల్లాలో 21 షాదీఖానాలు కలిపి మొత్తం 146 షాదీఖానాల నిర్మాణం ఇంకా పూర్తిచేయవలసి ఉంది. వీటన్నింటిని పూర్తిచేయడంకోసం

ప్రతిపాదనలను తెప్పించడం జరిగింది. కొన్ని షాదీఖానాల తలుపులు, కిటికీలు, మరుగుదొడ్లకు మరమ్మత్తులు, త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించవలసి ఉంది. వీటన్నింటినీ కూడా దశలవారీగా పూర్తిచేయాలని నిర్ణయం తీసుకున్నాము. వీటికోసం దాదాపు రూ. 14 కోట్లు అవసరమవుతాయి. రాబోయే ఆరు లేదా ఏడు నెలల్లో ఈ బడ్జెట్, ఆ బడ్జెట్‌ను కలిపి వాటన్నింటినీ పూర్తిచేస్తామని తమరిద్వారా నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ షరీఫ్ మొహమ్మద్ అహ్మద్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ముస్లిమ్‌ల కోసం షాదీఖానాలను ఏర్పాటుచేయాలని ఆనాడు విలువైన భూములను ఇవ్వడం జరిగింది. గత పదిహేను సంవత్సరాల నుంచి బేస్‌మెంట్ స్థాయిలోనే ఆ షాదీఖానాలు ఉండిపోయాయి. వాటిని త్వరగా పూర్తిచేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. కాంగ్రెస్ పార్టీ హయాంలో మంజూరుచేసిన షాదీఖానాలలో కూడా 50 శాతం షాదీఖానాల నిర్మాణం పూర్తికాలేదు. షాదీఖానాల విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దానివల్ల చెప్పుకోవడానికి షాదీఖానాలు ఉన్నప్పటికీ అవి అసంపూర్తిగా ఉన్నాయి. వాటిని వెంటనే పూర్తిచేయడం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించాలని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. అంతేకాకుండా, పూర్తిచేసిన షాదీఖానాలు కూడా పాడైపోయి నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని సక్రమంగా నిర్వహించడం కోసం ప్రభుత్వం దృష్టి సారించవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. షాదీఖానాలను నిర్వహించడానికి పూర్తిస్థాయిలో అధికారులు లేరు. జిల్లాకు కేవలం ఒక అధికారి మాత్రమే ఉన్నారు. ప్రతి షాదీఖానాను నిర్వహించడం కోసం కమిటీలను నియమించుకునే సౌలభ్యం ఉంది. ఆ కమిటీలను నియమించడం కోసం కూడా ప్రభుత్వం చొరవ చూపాలని ఈ సందర్భంగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, సభ్యులు చెప్పినట్లు కాంగ్రెస్ పార్టీ హయాంలో 146 షాదీఖానాలు అసంపూర్తిగా ఉన్న మాట వాస్తవమే. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అయింది. షాదీఖానాల మరమ్మత్తుల కోసం కూడా ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. త్వరలోనే వాటన్నింటి నిర్మాణాన్ని పూర్తిచేస్తాము. అదేవిధంగా, షాదీఖానాల నిర్వహణకోసం కొన్ని కమిటీలు ఉన్నాయి. వాటిలో కొన్ని కమిటీలు సమర్థవంతంగా పనిచేయడం లేదు. గౌరవసభ్యులు చెప్పినట్లు వాటి స్థానంలో కొత్త కమిటీలను నియమించి, ఒక అధికారిని ఆథరైజ్ చేసి, తప్పకుండా ఆ షాదీఖానాలకు పూర్వవైభవం తెస్తామని ఈ సందర్భంగా తమరిద్వారా హామీ ఇస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారూ, ఎమ్.ఎల్.ఏ. నిధుల నుంచి గతంలో నేను కూడా కర్నూలులో షాదీఖానాల నిర్మాణం కోసం ఇచ్చాను.

శ్రీమతి పమిడి శమంతకమణి: అధ్యక్షా, మైనారిటీ సంక్షేమంలో క్రైస్తవులు కూడా ఉన్నారు. చాలా చర్చిల విషయంలో కూడా వారు సహాయం చేస్తామని అన్నారు. పల్లెల్లో చిన్న చిన్న చర్చిలు ఉన్నాయి. క్రిస్మస్ పండుగ త్వరలోనే వస్తోంది. ఆ చర్చిలలో క్రైస్తవులు

ఆరాధన చేసుకోవడానికి మంత్రిగారు క్రైస్తవులపై దయచూపుతారేమో తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పినట్లు క్రైస్తవుల పట్ల కూడా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేస్తూ ఉంది. గౌరవ సభ్యురాలుకు ఈ విషయం తెలుసో, లేదో కానీ, శింగనమలలో కూడా ఈ మధ్యనే కొన్ని చర్చిలకు మేము నిధులను మంజూరుచేయడం జరిగింది.

అధ్యక్షా, తమరు ప్రత్యేకమైన శ్రద్ధను తీసుకుని షాదీఖానాల నిర్మాణం కోసం నిధులను మంజూరుచేసినందుకు తమరిని ప్రత్యేకంగా నేను అభినందిస్తున్నాను. సభ్యులకు వచ్చే నిధుల నుంచి తప్పనిసరిగా కొన్ని నిధులను షాదీఖానాల నిర్మాణం కోసం మంజూరుచేయాలని నేను సభ్యులందరినీ తమరిద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, I will take up item No.II. All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

## 3.PAPERS LAID ON THE TABLE:

1. A copy of the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Ordinance, 2015 (A.P. Ordinance No.3 of 2015), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.
2. A copy in each of the 35th and 36th Annual Reports of the Andhra Pradesh Tourism Development Corporation Limited for the Years, 2010-2011 and 2011-2012 respectively, as required under Section 619-A (3) of the Companies Act, 1956.
3. A copy of the 39th Annual Report of the Andhra Pradesh Forest Development Corporation Limited for the Year, 2013-14, as required under Section 619-A of the Companies Act, 1956.
4. A copy of the 40th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the Year, 2013-14 (01.04.2013 to 01.06.2014), as required under Section 619-A of the Companies Act, 1956.
5. A copy in each of the 18th, 19th, 20th and 21st Annual Reports of the Andhra Pradesh Urban Finance and Infrastructure Development Corporation Limited for the Years, 2010-2011, 2011-2012, 2012-2013 and 2013-2014 respectively, as required under Sections 394 and 395 of the Companies Act, 2013.

Now, the House is adjourned to meet again tomorrow the 18th December, 2015 at 10.00 a.m.

(Then, the House adjourned at 12.06 p.m.)

***